

303445

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARARAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతి వారం తప్పక చదువుచున్నారా?

ఉదయం *** విజయవాడ, సోమవారం 16-2-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA Copies 56 సంచిక 311 6 పుటలు 12 పైసలు

ప్రాథమిక స్వాతంత్ర్యాలులేని ప్రజాస్వామ్యం అర్థరహితం: శ్రీ వాజ్‌పాయి ప్రకటన

దీని మార్పులకు జనసంఘం తీవ్రంగా వ్యతిరేకత

పార్లమెంటు, సుప్రీంకోర్టులకంటే రాజ్యాంగం ఉన్నతమైనదని వివరణ

మంగళగిరి, తెనాలి సభల్లో ప్రసంగాలు

(స్వకీయ విలేఖరి) తెనాలి, ఫిబ్రవరి 15:

ప్రాథమిక స్వాతంత్ర్యాలు లేని ప్రజాస్వామ్యం అర్థరహితమనీ, రాజ్యాంగం ప్రజలకు లభింపజేసిన ప్రాథమిక స్వాతంత్ర్యాలను మార్చే ప్రయత్నాలను జనసంఘం తీవ్రంగా ప్రతిఘటించగలదనీ అఖిలభారతీ జనసంఘం అధ్యక్షులూ పార్లమెంటు సభ్యుడూ శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ నేడు ఇక్కడ స్పష్టంగా ప్రకటించారు.

పార్లమెంటు కంటేనూ, సుప్రీం కోర్టు కంటేనూ కూడా రాజ్యాంగం ఉన్నతమైనదనీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేని కమ్యూనిస్టులు రాజ్యాంగాన్ని వినియోగించుకుంటూ దాని (రాజ్యాంగాన్ని) నిర్వీర్యం చేసే దిశలో జనస్వామ్యాన్ని పుష్టిపరచడానికి ప్రయత్నిస్తున్నారనీ కూడా ఆయన ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ హెచ్చరిక చేశారు.

సభకు డా. బలిజేపల్లి పుల్లయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర జనసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ రామాచార్యులు స్వాగతం చెప్పారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రావిపాటి ఆంజనేయులు సభా పెక్కు సంస్థల ప్రతినిధులు శ్రీ వాజపాయ్‌కి పూలదండలు వేశారు. తెనాలి ప్రజలు శ్రీ వాజపాయ్‌కి రు 10 వేలు నిధి సమర్పిస్తున్నట్లు శ్రీ రామాచార్యులు తెలియజేశారు. అఖిలభారత జనసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జాపూడి యజ్ఞ నారాయణ, రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ జి. మధుసూదనరెడ్డి, రాష్ట్ర జనసంఘం అర్థవైతాళిక శాస్త్రజ్ఞులు శ్రీ గోపాలరావు ఠాకూర్, శ్రీ వాజపాయ్ పాల్గొంటారు.

శ్రీ వాజపాయ్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "ఎంతో కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్నిదేశంలో నుంచి, విదేశాల నుంచి వచ్చే ప్రమాదాల నుండి మనం రక్షించుకోవడం అవసరం. ఈ నాడు భారత దేశం అమెరికా ఆహారధాన్యాలు, రష్యా ఆయుధాలు, ప్రపంచ బ్యాంకు ఋణాలు లేకపోతే మనుగడ సాగించలేని స్థితికి వచ్చింది. జనసంఘం ఈ విదేశీ సహాయాలను, ఋణాలను వ్యతిరేకిస్తున్నది. గాంధీజీ తలపోసిన స్వదేశీ ప్రణాళిక రూపొందాలని కోరుతున్నది.

"ప్రభుత్వరంగం పట్టి దుబారా రంగం దానివల్ల ఏటా భారీ నష్టాలు వస్తున్నాయి. మనకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందిగాని, ఆర్థికంగా మనం ఇంకా స్వతంత్రులంకారేదు. జనసంఘం జాతీయీకరణ విధానాన్ని వ్యతిరేకించడంలేదు గాని, ప్రణాళికలు కార్మికులకు ప్రాధాన్యం ఇచ్చి, ఇతోధికంగా ఉపాధి సదుపాయాలు కల్పించాలని కోరుతున్నది.

"జనసంఘం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను, సమిష్టిరంగాన్ని కోరుతున్నది. కీలక పరిశ్రమలు, రక్షణ సామగ్రుల పరిశ్రమలు ప్రభుత్వ రంగంలోనూ, మిగతాని ప్రైవేట్ రంగంలోనూ ఉండాలని సూచిస్తున్నది. ప్రభుత్వ సంస్థ స్వామ్యం అధ్వాన్నమైనది. అందువల్ల ఆర్థిక, రాజకీయ శక్తి వికేంద్రీకృతం కావాలని జనసంఘం కోరుతున్నది.

"దురదృష్టవశాత్తు ఈనాడు ఆర్థిక సమస్యలన్నిటినీ ప్రధాన మంత్రి తమ రాజకీయ అవసరాలకు వినియోగించుకుంటున్నది. కాంగ్రెసులో వచ్చిన చీలిక కూడా సిద్ధాంతాల పల్లవించిందికాదు శ్రీ కామరాజ్‌శ్రీమతి గాంధీ కంటే ఎక్కువ హేతుబద్ధమైన సమస్యలున్నవి.

"ఆకాశవాణిని దుర్వినియోగం చేసి, పత్రికలను లాలించి, బెదరించి శ్రీమతి గాంధీ విషయంలో వ్యక్తిపూజను ప్రోత్సహించడానికి బుద్ధి పూర్వకంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజకీయాలు అవకాశవాదం స్థాయికి దిగజారాయి.

"జోడు ఎద్దులకోసం వివాదపడేబదులు గాంధీజీ చూపించినట్లుగా పార్టీ పేరు, జెండా, చిహ్నంపూర్తిగా వదలిసందిగా ఉభయ కాంగ్రెసు పార్టీలకు నేను సూచిస్తున్నాను.

"ప్రధాన మంత్రి, కమ్యూనిస్టులతో కుదుర్చుకున్న అపవిత్రమైన పొత్తును ప్రతిఘటించేందుకు ప్రజలు జాగ్రత్తగా కావాలి.

"ప్రతి భారతీయుడు, భారతదేశం పట్ల భక్తి ప్రపత్తులు కలిగి ఉండాలని జనసంఘం కోరుతున్నది. ఇందుకు మతం, కులం, భాష అడ్డురావడం. రాజకీయ అవసరాలకోసం జనసంఘం తన సిద్ధాంతాలను మార్చుకోదు. భారతదేశం మరొక దేశంపై ఆధారపడకుండా పటిష్ఠంగా గాను, ప్రధాన ప్రతిపక్ష రాజ్యాంగాలు తయారు కావాలని అది కోరుతున్నది.

శ్రీ వాజపాయ్ హిందీ, ఇంగ్లీషు ప్రసంగాలను రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ వెనారసీదాస్ ఉన్నారు.

(మిగతా 5 వ పేజీలో)

మార్చి 10న 2½ లక్షలమంది రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది సమ్మె

శ్రీరాములు ప్రకటన: ఉద్యోగుల కోరికలపట్ల ప్రభుత్వ నిరపేక్షంపై విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 15.

తమ కోరికలపట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రెండున్నర లక్షలమంది రాష్ట్రప్రభుత్వ సిబ్బంది మార్చి 10 వ తేదీన ఒక రోజు సమ్మె జరుపుతారు

రాష్ట్ర ఎన్. జి. ఓల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు ఈ విషయం నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెల్పుతూ, సంప్రదింపుల ద్వారా ఒక పరిష్కారానికి రావాలన్న ఉద్దేశ్యంతో చర్చలు ప్రారంభించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డిని పెక్కుసార్లు తాము కోరామని, అయినప్పటికీ ప్రయోజనం లేక పోయిందని తెల్పారు. "ఉద్యోగుల ఆందోళనను వ్యక్తం చేస్తూ, వెంటనే ప్రభుత్వం శత్రు చూపాలని కోరుతూ మహాసభలు జరిగాయి. ఇన్ని విధాలైనందున ఉద్యోగులు ఇప్పుడు తప్పనిసరిగా ఒకరోజు సమ్మెకు పాల్పడవలసి వచ్చింది. అని ఆయన వివరించారు.

ఉద్యోగుల కోరికలు: ప్రతి మూడేళ్లకొక సర్వీస్‌కు ఒక ఇంక్రిమెంటు చొప్పున వెయ్యేటి ఇవ్వాలి. ప్రావిడెంట్ ఫండ్‌కు జమకట్టిన కరువుభత్యం ముదర ఇవ్వాలి. వేతనాల స్కేళ్లలో అవక తవకలను సరిదిద్దాలి. నాలుగవ తరగతి ఉద్యోగులకు రుణం, లోయర్ డివిజన్ గుమాస్తాలకు, పైప్‌పిన్టులకు,ఇతర స్కేల్డ్ సిబ్బందికి రు 110లు మూలవేతనం ఇవ్వాలి. ఇంటి అద్దెభత్యం పరిధిని రూ. 1000 జీతం పరిమితి వరకు వర్తింపచేయాలి. ఇంటి అద్దె భత్యం లెక్కించేందుకు డియర్‌నెస్ పేను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఇంటిఅద్దెభత్యం ఉద్యోగులందరికీ ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమంగా మూల వేతనంలో 15 శాతం చొప్పున సిటీ కంపెన్సేటరీ భత్యం ఇవ్వాలి. పర్సనల్ ఫైళ్లు తొలగించాలి. సేవా పరిస్థితులను సవరించాలి. నిర్ణీత సమయం నియమించిన ఉద్యోగులకు (వర్కు చార్జ్‌డ్ స్టాఫ్) కన్‌టిన్‌జంట్ సిబ్బంది, స్థానిక సంస్థల సిబ్బంది సవరించబడిన వేతనాల స్కేళ్లు ఇవ్వాలి. కరువు భత్యం రేట్లలో వ్యత్యాసాలను తొలగించాలి. కాంట్రాక్టు జీతాలు వచ్చే ప్రభుత్వ సిబ్బందికి ఇవ్వాలి. ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ సంఘం సిఫార్సు చేసిన జీతాల స్కేళ్లు అమలు పరచాలి. రిట్రెంచ్‌మెంట్ నిలిపివేసి, రిట్రెంచ్ చేసిన సిబ్బందికి తిరిగి ఉద్యోగాలివ్వాలి.

పబ్లిక్ వర్క్సు శాఖలో పని చేస్తున్న 50 వేల మంది వర్క్‌చార్జ్‌డ్ సిబ్బంది కూడా తమ కోరికల సాధనకై మార్చి 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మె జరపడానికి నిశ్చయించుకున్నట్లు శ్రీ శ్రీరాములు చెప్పారు.

శ్రీ శ్రీరాములు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య కార్యదర్శి కూడాను. స్థానిక ఉద్యోగుల కోరికలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, బీహార్, కేరళ రాష్ట్రాలకు చెందిన సుమారు 12లక్షల మంది సిబ్బందిని మార్చి 10 వ తేదీన సమ్మె జరిపేందుకు అనుమతించడం జరిగిందన్నారు. జాతీయ వేతన విధానం రూపొందించడం, కరువుభత్యానికి సంబంధించిజాతీయ సూత్రాన్ని తయారు చేయడం కార్మిక సంఘాల హక్కులవంటి సమాన్య కోరికలపై ఇతర రాష్ట్రాలలో ప్రదర్శనలు జరుగుతున్నాయన్నారు.

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం సమస్యం

జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

బెంగళూరు, ఫిబ్రవరి 15: కర్ణాటక, తెలంగాణా శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రతిపక్షంలో చేరినందువల్ల అక్కడ మంత్రివర్గానికి వచ్చిన ప్రమాదం చెప్పుకోదగినది ఏమీ లేదని కొత్త కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్, నేడిక్కడ పేర్కొన్నారు.

విలేఖరులు తేసిన ఒక ప్రశ్నకు శ్రీ రామ్ సమాధానం చెబుతూ, ఎట్టి పరిస్థితినయినా సరే ఎదుర్కొనుటకు శ్రీ బ్రహ్మానందరెడ్డి [illegible] సమర్థవంతంగా [illegible]

తెలంగాణాపై: జనవాక్య సేకరణ

మొరార్జి ప్రాతికూలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: గోవాలో మాదిరిగా తెలంగాణాలో జనవాక్య సేకరణకు కాంగ్రెసు (సంస్థ) నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ తమ ప్రతికూల్యం వ్యక్తం చేశారు.

ఇక్కడకు రాగానే విలేఖరులు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ "గోవావిషయంవూర్తిగా వేరు అన్నారు.

గోవా అదివరకు భారత్ అంతర్భాగం కాదు. గోవా ప్రత్యేక రాష్ట్రంగా వుండటానికి ఇష్టపడతారో, లేక పొరుగువున్న మహారాష్ట్రలో చేరతారో యీ విషయం వారిని సంప్రతించడం జరుగుతుందని గోవా ప్రజలకు వాగ్దానం యివ్వబడింది, అని శ్రీ మొరార్జీ అన్నారు.

కాంగ్రెస్ నాయకులతో మొరార్జి చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15.

అఖిలభారత కాంగ్రెస్ (సంస్థ) నాయకులు శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ సాయంత్రం కాంగ్రెస్ కార్యాలయంలో (సంస్థ) కాంగ్రెసుకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, కాంగ్రెసు కమిటీ ప్రముఖ సభ్యులను కుసుకుని కాంగ్రెసు సంస్థ నిర్వహణకు సంబంధించిన అనేక విషయాలపై చర్చించారు. ఈ సమావేశానికి పత్రికా ప్రతినిధులను రానివ్వలేదు. సుమారు 40 నిముషాలపాటు జరిగిన సమావేశానంతరం బయటికి రాగానే శ్రీ మొరార్జీ దేశాయ్ పత్రికా ప్రతినిధులతో బాధ్యతగల

మిగతా 7 కాలంలో

భారతదేశానికి బ్రిటన్ సహాయపు ఒడంబడికపై బ్రిటిష్‌మంత్రిణి శ్రీమతి బ్యాడీల్ వార్ట్, కేంద్ర ఆర్థిక సహాయమంత్రి శ్రీ పి. సి. సేన్ ఈనెల 11 న సంతకాలు చేశారు.

మద్యనిషేధం అమలుకు శాంతియుత సత్యాగ్రహం

ప్రజలంతా ఉద్యమంలో పాల్గొనాలని హైదరాబాద్ సభలో మొరార్జి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 15.

మద్యనిషేధం అమలుచేయని ప్రభుత్వాలు మళ్ళీ ప్రభుత్వాలోకి రాజాలవని ప్రజలు ప్రభుత్వానికి నిర్ణయం చెప్పాలని, మద్యనిషేధం అమలుకు శాంతియుతమైన సత్యాగ్రహం జరిపి వేలాదిమంది ఈ ఉద్యమంలో పాల్గొని ఇందువల్ల ప్రజలకు కలిగే నష్టాలను ప్రభుత్వానికి తెలపాలని శ్రీ మొరార్జీ దేశాయ్ ఈరోజు సాయంత్రం ఇక్కడ పేర్కొన్నారు.

ఈ రోజు సాయంత్రం శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ కార్యక్రమ, సర్వోదయ కార్యకర్తల సభలో మాట్లాడుతూ శ్రీ మొరార్జి పై విధంగా ఉద్బోధించారు.

శ్రీ ప్రభాకర్‌జీ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్.వి. వారి స్వాగతం పలికారు. శ్రీ మొరార్జీదేశాయ్ భాషానిలయం వద్దకు రాగానే కొందరు నల్లజెండాలు తీసుకుని సిండికేట్ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో కారుపై మూగారు. అయిదు నిముషాలపాటు శ్రీ మొరార్జీని కారు దిగనివ్వలేదు.

శ్రీ మొరార్జీ తమ ప్రసంగంలో మద్యనిషేధం, నిర్మాణ కార్యక్రమం గాంధి ప్రవచించిన 14 అంశాలలో ఒకటని, రాజ్యాంగంలో తెలిపిన ఆదర్శాలలోకూడా అది ఒకటని, కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా మద్యనిషేధాన్ని అమలు చేయాలని వారు. మద్యనిషేధం అమలువల్ల ఎన్ని కుటుంబాల లాభపడ్డాయని, ప్రభుత్వానికి నష్టం వస్తుందన్న పేరుతో దాన్ని రద్దు చేయడం భావ్యంకాదని ఆయన పేర్కొనారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభలో అధిక సభ్యులుమద్య నిషేధం తీసివేయమన్నందువల్ల తీసివేశామంటున్నారని, ప్రభుత్వం మద్య నిషేధం తీసివేయడం అప్పని ప్రజల లను ప్రతినిధులకు తెలియ జేయాలని శ్రీ మొరార్జీ సలహా యిచ్చారు.

నిర్మాణ కార్యకర్తలు గ్రామాలకు వెళ్ళి ప్రజలకు కర్తవ్యప్రబోధం చేయాలనీ, మద్య నిషేధం తిరిగి అమలు చేయాలానికి శాంతియుతంగా సత్యాగ్రహం జరపాలనీ, ఆంధ్రప్రదేశ్‌లో వేలువేలు ఇందుకు ముందుకు వస్తారని ఆయన చెబుతున్నారని అన్నారు.

ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మద్యనిషేధాన్ని రద్దుచేయాలని ప్రయత్నిస్తే, అది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి శ్రీ మొరార్జీ స్పష్టం చేశారు.

ఢిల్లీ అధికారంలోవున్నప్పుడు ఎందుకు అమలు చేయలేదు అని ప్రశ్నించగా తాను ఆర్థికమంత్రిగా మాత్రమే వున్నానని, ప్రధాన మంత్రిగా వున్నట్లయితే అప్పుడు అమలుచేసే ప్రయత్నమని సమాధానం చెప్పారు. మద్య నిషేధం అమలుచేస్తే వచ్చినష్టం భర్తీ చేయడానికి కేంద్రప్రభుత్వం కొంత డబ్బు యివ్వగలదని తాము వూహించడ్డామనికూడా ఆయన పేర్కొనారు. రాయితీ పాటించి చెప్తే దాని సవరించడానికి ప్రజలు అధికారం వుందని శ్రీ మొరార్జీ స్పష్టం చేశారు.

(పరిశీలన తిరువాయి)

ప్రతిష్ఠాత్మకంగా ఎలా వ్యవహరించాలి అనే విషయాలు చర్చించామన్నారు.

సంస్థకు సంబంధించిన్యాయం ఆ మాత్రమే అన్నారు. శాసనసభ ఉప నాయకుడు శ్రీ ప్రగడ కోటయ్య ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపారు.

బెంగుళూరు నుండి బొంబాయి కాంగ్రెస్ వరకు జరిగిన సంఘటనలను శ్రీ మొరార్జీ సంబంధపోకపరం చేశారని తెలంగాణా కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ రాజ రామేశ్వరరావు తెలియజేశారు.

కాంగ్రెసు శాసన సభ్యుల సమావేశంలో శ్రీ మొరార్జీ ప్రసంగిస్తూ, దేశంలో ప్రతిష్టగా మన సురుతర బాధ్యతలు నిర్వహించవలసి ఉందని, అధికార కాంగ్రెసు అనుసరిస్తున్న అక్రమాలు ప్రతిపక్ష సభ్యులమైన మనం బాగా జాగ్రత్తగా గమనించి ప్రజలకు సత్యాన్ని అర్థమయ్యే విధంగా కృషిచేయాలని ఉద్బోధించినట్లు తెలుస్తోంది.

బెంగుళూరు ఎ.ఐ.సి.సి. సమావేశం నుండి నేటి వరకు కాంగ్రెసు సంస్థలో జరిగిన మార్పులు అన్నీ శ్రీ మొరార్జీ సవివరంగా వివరించి చేసినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశంలో పాల్గొన్నవారిలో సుమారు పార్లమెంటు సభ్యులు, 20 మంది శాసన సభ్యులు, 7గురు శాసనమండలి సభ్యులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. శాసనసభ కాంగ్రెసు పక్ష నాయకుడు డాక్టర్ టి.వి.ఎస్. సుబ్బయ్య రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులను వివరించి సంస్థా కాంగ్రెసు సంస్థ గత విషయాలను శ్రీ మొరార్జీకి నివేదించినట్లు తెలుస్తున్నది.

మొరార్జీకి నల్లజెండాల ప్రదర్శన

సభ ప్రవేశ మార్గంలో ఆటంకం

హైదరాబాద్, ఫిబ్రవరి 12: కాంగ్రెసు (సంస్థ) నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్, ఈ సాయంకాలం ఇక్కడ ఒక సభ్యత్వానికి వచ్చినప్పుడు, సుమారు 100 మంది ప్రదర్శకులు నల్లజెండాలు పట్టుకుని, వ్యతిరేక నినాదాలు చేస్తూ ఆయనను త్రోసివేశారు.

ప్రదర్శకులలో ఒకరు శ్రీ దేశాయ్ మెడకు ఒక నల్లజెండా కడుతూ ఉండటం కన్పించింది. మొరార్జీ అయన పెట్టుకున్న గాంధి టోపీని తీసి గిరాటు వేశారు.

ప్రదర్శకులు మొరార్జీ డౌన్ డౌన్, సిండికేట్ డౌన్ డౌన్, జనసంఘ, స్వతంత్ర సిండికేట్ కూడాలు డౌన్ డౌన్ సోషలిజం శత్రువు మొరార్జీ మెడకు తిరిగి సో అంటూ నినాదాలు చేశారు.

శ్రీ మొరార్జీ పోలీసు బందోబస్తు, తమను పోలు లోలకి వెళ్లనీయవలసినదని ప్రదర్శకులను కోరారు. కాని ప్రదర్శకులు త్రోసి ఆటకాయించటం సాగించారు. ద్వారం వద్ద దాదాపుగా సంఘర్షణ జరిగినంతపని అయింది.

సభా నిర్వాహకులు అతి కష్టం మీద శ్రీ మొరార్జీని వెంట ఉండి పోలు లోపలకు తీసుకుని వెళ్లారు.

ఆంధ్రపత్రిక ప్రతినిధి ఇలా తెలియజేస్తున్నారు.

శ్రీ మొరార్జీ కారు సభాస్థలికి చేరుకోగానే సిండికేట్ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో ప్రదర్శకులు వారిని ముగారు. అయిదు నిముషాలపాటు శ్రీ మొరార్జీని కారు దిగనివ్వలేదు. అక్కడ పోలీసులు వారించలేదు. సభ జరుగుతుందని తెలిసి చూడాలంది ఎనం ఒక గంట ముందుగానే అక్కడకు వచ్చారు. నల్లజెండాల ప్రదర్శనం చేసినవారు పాతిక (25) మంది మాత్రమే. ఈ టోపీలో శ్రీ మొరార్జీ టోపీకూడా పడిపోతే నల్లజెండా కట్టుకున్నారు. నల్లజెండాను ఆయన మెడకు విసిరివేశారు. నల్లజెండాను కర్రమీద అమర్చి చుట్టూ నిలబడి రోపులను తీసుకునివెళ్లారు.

శ్రీ రిజక్‌రాం అరెస్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ఎండిమోర్ భవన్యాంపై కేంద్రం చేసిన నిర్ణయానికి నిరసనగా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన శ్రీ రిజక్‌రాంను మరి 20 మందిలో ఇక్కడికి 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న సోనిపేట్ పోలీసులు అరెస్టు చేశారు. 144వ సెక్షనును ఉల్లంఘించినందుకు ఈ అరెస్టులు జరిగాయి

వ్యక్తిగత ఆస్తిపన్ను రద్దుకు ప్రయత్నాలు

మైసూరు కాంగ్రెసు మహాసభ ఖండన

బెంగుళూరు, ఫిబ్రవరి 15

వ్యక్తిగత ఆస్తిపన్ను సంబంధించిన ప్రాథమిక హక్కు తొలగించడానికి జరుగుతున్న ప్రయత్నాలను మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభ ఖండించింది.

రాజకీయ పరిస్థితిపై ఆమోదించిన ప్రధాన తీర్మానంలో ఈ మేరకు ఒక సవరణ చేర్చబడి ఆమోదించబడింది.

ఆదాయాలపై సీలింగు విధించాలని కోరుతున్న మరొక సవరణ తీర్మానం ఉపసంహరించబడింది. ఆదాయాలపై పరిమిత విధించే బదులు ఆస్తి భూసంస్కరణల ద్వారా సాధించాలని సవరణ తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీఎస్. ఎం. సిద్ధయ్య సేంక్షేప్తత్వాత ఈ సవరణ ఉపసంహరించబడింది. పట్టణాలలో అన్నప్పటికీ కూడా పరిమితి విధించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ముస్లిమేతర ప్రభుత్వాలకూ [illegible] ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో కాంగ్రెసు [illegible] కాంగ్రెసు సంస్థకు విధేయులై [illegible] మహాసభ విమర్శ చేసింది. పార్టీలలో చేతులు కలుపుతున్నదని రాజకీయ తీర్మానంలో విమర్శించారు.

కొత్త కాంగ్రెసు పార్టీ కమ్యూనిస్టులు, తోసా, డి. ఎం. కె., అకాలీదల్, ముస్లిం లీగ్ వంటి మతతత్వ పార్టీలతోను చేతులు కలుపుతున్నదని ఈ తీర్మానంలో ఆరోపించారు.

దేశంలో రాజకీయ పరిస్థితిపై ప్రజలను సరిఅయిన మార్గంలో పెట్టడానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని తీర్మానంలో విజ్ఞప్తి చేయబడింది.

శ్రీ నిజలింగప్ప నాయకత్వాన్ని దేశ ప్రజలు బలపరచాలని మహాసభ కోరింది.

ముస్లిమేతరమైన, అభ్యుదయకరమైన ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో కాంగ్రెసు [illegible] కాంగ్రెసు సంస్థకు విధేయులై [illegible] మహాసభ విమర్శ చేసింది.

గిద్దలూరు వంచాయితి

(కర్నూలు జిల్లా)

వేలం & టెండరు నోటీసు

28-2-70 వ తేది వుదయం 10 గంటలకంటె గిద్దలూరు గ్రామ పంచాయితీ కిందిన జనపెట్టిండు, కూరగాయల మార్కెట్టు, బార్బరిషాప్పు, మాంసపు అంగళ్ళు, వగైరా 1970-71 సంవత్సరమునకు వేలంపాటనిస్తాను. పాట్యమును ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే పంచాయితి ఆఫీసువద్ద బహిరంగ వేలం చేయబడును.

27-2-70 వ తేది 3 గంటలవరకు 1970-71 కి యెద్దులు వస్తులు చేయుటకు వీల్లు టెండర్లు తీసికొనబడును. అదే రోజు 4 గంటలకు కంపోస్టు, పాత సామానులు, మార్కెట్ టోల్సు వేలం చేయబడును.

పూర్తి వివరములు ఆఫీసు పనిచేయుకాల సమయములో తెలిసికి నవచ్చును.

(సం) వై. వీరారెడ్డి

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

ఇండ్లు అమ్మకం

ప్రకటన అధికార రహితము

ఆంధ్రప్రభ 4-2-1970 తేది డాక్టరు యం. వీరభద్రరావు రికార్డు సిటీ అసిస్టెంట్ సర్జను, నిడుబ్రోలు చేసిన తెనాలి కి పైపేటలోని కొయింటు పెంకుటిల్లు, ముందు ఖాళీ స్థలమును గురించిన అమ్మకము ప్రకటన అధికార రహితమైనది. అవి అమ్ముటకు వారికి అధికారము లేదు. మిగతా భాగస్తులము పేరు అంగీకరించము. వారి ద్వారా కొన్న వారికి ఎట్టి హక్కులు కలుగజాలవని కోర్టు వద్దని తెలియజేయుటమైనది.

మోటుపల్లి బాబురావు,
కొత్తపేట, తెనాలి.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

ఆంధ్ర సచిత్ర
వారపత్రిక చదవండి

శ్రేష్ఠమైనది + ధర తక్కువైనది
అమర్‌కోస్
ప్యూర్ గ్లూకోస్ పవుడర్
శీఘ్ర శక్తి బలమునకు
50, 100 & 450 గ్రా. పాకెట్లు
అమ్సాన్: పి. బి. 518, మద్రాసు-3. 16460, కోయాయి-18

నిరోధ్
కుటుంబ నియంత్రణను
సులభం చేస్తుంది
నిరోధ్ పురుషుల గర్భనిరోధానికి వుపయోగించే రబ్బరు తొడుగు. ప్రవంచమంతటా పురుషులు దీనిని వాడుతున్నారు. దేశ వ్యాప్తంగా ఇప్పుడిది లభిస్తున్నది. మీరు కుటుంబ నియంత్రణ అవసరించటానికి నిరోధ్ సులభమైన పద్ధతి. నిరోధ్‌ను వాడటం మూలంగా గర్భధారణ జరుగదు. కాబట్టి మీకుటుంబాన్ని పరిమితం చేసుకోగలరు. నిరోధ్ ఆరోగ్యానికి హానికరం కాదు. నిరోధ్ శ్రేష్ఠమైన రబ్బరుతో తయారు చేయబడింది. 15 పైసలకు కి లభిస్తాయి. ప్రభుత్వ సబ్సిడీద్వారా దీని ధర తక్కువ. కిరాణా కొట్లు, గ్రోసరీలు, హెమిస్టులు, మందుల షాపులు, జనరల్ మర్చెంట్లు మిగిలిన కొట్లు మొదలగు తోట్ల నిరోధ్‌ను అమ్ముతున్నారు. పురుషులారా! జన్మను నిరోధించే శక్తి మీ చేతుల్లో వుంది. నిరోధ్ వాడండి.
davp 69/494

అఖిలభారత శాయి సమాజ్ (రిజి)
మైలాపూరు, మద్రాసు-4. (ఫోన్: 74784)
శ్రీ శాయిబాబాకు కోటి అర్చన
శ్రీ శాయి పాదానంద రాధాకృష్ణ స్వామీజీ వారి 1970 ఫిబ్రవరి 20 వ తేది శుక్రవారం జి 7-15 గంటలకు ప్రారంభము. ఆదివం నుండి ఉదయం & సాయంత్రం అర్చన టిక్కెట్టు రు. 6/-. ప్రసాదంతో వక్కపెండి లాకెట్. పేరు, నక్షత్రం, గోత్రం వగైరా వివరములతో డబ్బు పంపండి. అనంతరి శ్రీ కలెక్టరీ, ఆల్ ఇండియా శాయిసమాజ్ (రిజి), మద్రాసు-4

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ (నీటిపారుదల శాఖ)

సూపరింటెండింగు ఇంజనీరు వారికార్యాలయము, నెల్లూరువర్కులు; నెల్లూరు

చిట్ టెండరునోటీసు

నెంబరు 118 తే 27-1-1970. కాంట్రాక్టు పద్ధతి-జి. టు.

నీలువేసిన టెండర్లు I, II, III తరగతులలో (జి. ఓ. 1077 పి. డబ్ల్యు. డి తే 10-7-1967 ది ప్రకారం రిజిష్టరు కాబడిన కాంట్రాక్టర్లనుండి మరియు ప్రసిద్ధిగాంచిన కాంట్రాక్టు సంస్థలనుండియు లూ క్రింద కనపరచిన పనులకుగాను నెల్లూరు వర్కులు సూపరింటెండింగు యింజనీరు నీటిపారుదలశాఖ) నెల్లూరువారి తే 16-3-70 ది న సాయంకాలం గం. 4-00 వరకు తీసుకొనబడును. వరకు టెండరులు అదే రోజున సాయంకాలం గం. 4-30 తెరువబడును.

వరుస నెంబరు	పని పేరు	టెండరు డాక్యుమెంటు ఖరీదు	టెండరు దరావతు రుసుము	పని పూర్తి చేయవలసిన కాలము
		రు.	రు.	
1.	నెల్లూరుజిల్లాలోని కనుపూరు కాలువ త్రవ్వకము మై 11/6 నుండి 13/0 వరకు మరియు అందరు టన్నెలు మై 12/0+550 దగ్గర కట్టుట.	20-60	10,000	ఒక సం.రం
2.	కనుపూరు కాలువ త్రవ్వకము మై 13/0 నుండి 13/6 వరకు మరియు 'రుల్' క్లాము వంతెన మై 13/1+280 వద్ద. పైపులక్స్ కట్టు మై 13/2+352, 13/3+470 వద్ద. మరియు సూపర్ పాసేజి మై 13/6 దగ్గర నిర్మించుట.	20-60	19,700	do
3.	కనుపూరు కాలువకు పైపు అక్విడెక్టు మై 14/0+70 వద్ద కట్టుట మరియు సూపర్ పాసేజి మై 14/3 దగ్గర కట్టుట.	20-60	5,500	do
4.	కనుపూరు కాలువ త్రవ్వకము మై 15/1 నుండి 16/0 వరకు (మిగిలిన పనిమాత్రం)	20-60	5,400	do
5.	కనుపూరు కాలువ త్రవ్వకము మై 16/0 నుండి 17/0 వరకు (కొరవ పని మాత్రం) మరియు సూపర్ పాసేజి మై 16/1+330 16/4+550 మరియు మై 17/0 దగ్గర కట్టుట.	20-60	9,000	do
6.	కనుపూరు కాలువకు మై 17/2+330 దగ్గర సూపర్ పాసేజి కట్టుట.	20-60	1,000	ఆరునెలలు మాత్రం
7.	కనుపూరు కాలువ త్రవ్వకము మై 17/4 నుండి 18/0 వరకు (కొరవ పని మాత్రము) మరియు వంతెన మై 17/7+605 వద్ద కట్టుట.	20-60	16,800	ఒక సం.రం
8.	కనుపూరు కాలువ త్రవ్వకము (కొరవ పని మాత్రము) మై 18/0 నుండి 19/0 వరకు మరియు పైపను మై 18/2+170 దగ్గర కట్టుట.	20-60	3,600	do
9.	కనుపూరు కాలువ త్రవ్వకము (కొరవ పని మాత్రము) మై 19/0 నుండి 19/6 వరకు మరియు అండరుటన్నెలు మై 19/4 వద్ద కట్టుట.	20-60	7,300	do
10.	కనుపూరు కాలువ త్రవ్వకము (కొరవ పని మాత్రము) డిస్కట్ మై 20/0 నుండి 20/6 వరకు.	20-60	17,500	do
11.	కనుపూరు కాలువ త్రవ్వకము (కొరవ పని మాత్రము) డిస్కట్ మై 20/6 నుండి 21/4 వరకు.	20-60	34,000	do
12.	కడపటల్లా పులివెంద్ల తాలూకాలోని పెండ్లూరు గ్రామము దగ్గర పాములూరు వంకకు అడ్డముగా చెరువు నిర్మించుట (కొరవ పని మాత్రము).	20-60	10,000	do

1. టెండరు షెడ్యూలులకుగాను అప్లికేషనులు తీసుకొను ఆఖరు తేది 2-3-70. ఆ తేదికి పైబడి సమర్పించు అప్లికేషనులు సాధారణముగా అనుమతించబడవు. టెండరు డాక్యుమెంటు ఖరీదు అప్లికేషనుతోటే చెల్లించవలయును.

2. టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగు యింజనీరు వారి కార్యాలయములో తే 9-3-70 ది నుండి కార్యాలయము పనిచేయు కాలములో పొందవచ్చును. (కార్యాలయము పనిచేయు కాలం గం 10-30 ఉదయం నుండి 5-00 సాయంకాలం)

3. వీళ్ళ యింజనీరు వారి దగ్గర రు. 50,000 వేలు డిపాజిటు చేసినటువంటి కాంట్రాక్టర్లు మాత్రము యీ పనులకుగాను కన పరచిన టెండరు ధరావతులలో 2/5 వంతు చెల్లించిన చాలును.

4. నెల్లూరు వర్కులు సూపరింటెండింగు యింజనీరు వారు పై పనులకుగాను వచ్చిన ఏ టెండరుగాని లేక మొత్తం టెండర్లుగాని త్రోసివుచ్చుటకు పూర్తి హక్కులు కలిగియుందురు.

5. ఆయిటములు 2, 7, 10 మరియు 11 లకు, I మరియు II తరగతుల కాంట్రాక్టర్లు మాత్రమే టెండరు పెట్టుటకు అర్హులు.

(సం) యం. శివరామిరెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు. నెల్లూరు వర్కులు, నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

తాళ్ళ క్రింద వివరింపబడిన పనులకు ఆంధ్రప్రదేశ్ తరపున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకై సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. [ఆర్ & బి] కాకినాడ సర్కిల్, కాకినాడ వారిచే వారి ఆఫీసువందు తేది 4-3-70 [బుధవారం] సా॥ 3 గంటల వరకు సీల్డు టెండర్లు ఆందుకొనబడును.

టెండర్లు ఆదేదినము సా॥ 3-15 గంటలకు తెరువబడును.

పనిపేరు: బి.ఎన్. 458.1961 ఎన్.ఎ. 3 నిబంధనల మేరకు 1.2192 మీటర్లు లోతైన వ్యాసముగలిగి, 2.4384 మీటర్లు పొడవుగల మొత్తం 453.542 మీటర్లు సిమెంటు కాంక్రీటు పైపులు సప్లయి చేసి, డెలివరీ చేయవలెను. ఈ పైపులు ఇండియన్ రైల్వేస్ స్టాండర్డ్స్ (ప్రకారమున్నవి, ఒక్కొక్క పైపునకు రెండు పైపుల జంటింపునకు పనతులతోను వుండవలెను.

ఈ పైపులను వారి ఫ్యాక్టరీవద్ద డెలివరీ చేయవలెను. కాన్‌యొక్క వర్కు స్పాటువద్ద డెలివరీ చేయవలెను.

వర్కుస్పాట్: ఎలమంచిలి రోడ్ సమీపమునగల గొజ్జివాక పంచదారకు చెందిన కొత్తూరువద్ద శారదానదికి అడ్డముగా 23/6.7 లో [38.22 కిలో మీటర్లు మరియు 38.42] నిర్మించుట.

2. సప్లయి పూర్తి కావలసిన కాలము: వర్కు ఆర్డరు జారీచేసినది మొదలు రెండు నెలల కాలము.

3. ఇ. ఎం. డి.:— రు. 15000/— [ఈ డబ్బును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. [ఆర్ & బి] విశాఖపట్నంవారికి చెందునట్లు "రిటెన్యూ డిపాజిట్స్" ఖాతాకు జమకట్టవలెను.]

4. పేట్రుబాక్సులోచేరి టెండరుడాకుమెంట్ల ఖరీదు: రు. 10/- [తిరుగు జమరాదు] [ఈ డబ్బును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. [ఆర్ & బి] విశాఖపట్నం-7 వారికి చెందునట్లు "పి.డబ్ల్యు. III—అదర్ రెమిటెన్సెస్" అనే ఖాతాకు జమకట్టవలెను.]

టెండరు డాకుమెంటు దరఖాస్తుపై పొందవచ్చును. సదరు దరఖాస్తుతో టెండరు డాకుమెంట్ల ఖరీదు చెల్లించిన చలానా జత పర్చవలెను. ఈ ఫారములను వర్కుసర్ ఆఫీసు టు ది సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. [ఆర్&బి] కాకినాడ వారిమండి తేది 20-2-1970 నుండి 3-3-1970 వరకు పని దినములలో యేనాడైనను పొందవచ్చును.

5. సూపరింటెండింగ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. [ఆర్&బి] కాకినాడ, యే కారణమును తెలుపక యే టెండరున్నైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించుటకు మరియు ఆర్డరు వేరు వేరు ఫారములలో దేనికైనా యిచ్చుటకున్నూ అధికారము పొందియున్నారు.

సూపరింటెండింగ్ ఇంజనీరు [ఆర్&బి]
కాకినాడ ఆర్&బి సర్కిల్, కాకినాడ
తేది 1-2-1970.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

మల్లె, కస్తూరి వెట్ల ఫలసాయమును యిజారాకు యిచ్చుటకై టెండరు నోటీసు

స్పెసిఫికేషన్ నెం: 7/1969-70

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకాలో, యెల్క్ట్రిసిటీబోర్డుకు చెందిన సుమారు 5 యకరముల భూమియందుగల మల్లె, కాగడా, కస్తూరి మొక్కల (పూల) ఫలసాయమును ఒక యేడాది కాలమువరకు యిజారాకు యిచ్చుటకై యీ క్రింది సంతకము దారునికి సీల్డు టెండర్లు తేది 26-2-1970 మ. 12 గంటల వరకు ఆందుకొనబడి, అదే దినము సా. 3 గంటలకు పోస్టరెయున్న టెండర్లు లేక వారి అధికారముగల ప్రతినిధుల యెదుట తెరువబడును.

టెండరు స్పెసిఫికేషనులు మరియు షెడ్యూలు తేది 19-2-70 నుండి 25-2-70 వరకు డివిజనల్ ఇంజనీరు, ఆపరేషన్ అండు మెయింటెనెన్సు, పరేఖాన్ పేట, నెల్లూరు వారిమండి పనిదినములలో యేనాడైనను సెట్టు ఒకటికి రు. 5-15 వంతున లోపము చెల్లించి పొందవలెను.

టెండరు స్పెసిఫికేషనులందు యివ్వబడిన షరతులకులోబడి పరవని టెండర్లు, వెంటనే నిరాకరింపబడును.

ఈ క్రింది సంతకముదారు యే కారణము, లేమ తెలుపక యే టెండరున్నైనా లేక అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసికొనియున్నారు.

జి. వెంకటేశ్వరరావు
డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు,
ఆపరేషన్ & మెయింటెనెన్స్,
పిన్: 467 పరేఖాన్ పేట, నెల్లూరు.

ఆంధ్రా యూనివర్శిటి

ప్రకటన

1970 మార్చి-ఏప్రిల్ నెలలో నిర్వహించవలసి యున్న ఈ క్రింద తెలిపిన పరీక్షలు ఆయా పరీక్షలకు ఎదురుగా తెలిపిన తేదీలలో ప్రారంభము కాగలవు. సదరు పరీక్షలకు దరఖాస్తు చేసియున్న అభ్యర్థులు, వారు ఎన్నుకొన్న కేంద్రములకు ఆయా పరీక్షల ప్రారంభమునకు మూడు రోజులు నుండుగ వెళ్లి, తగిన గుర్తింపు పత్రములు చూపించి సదరు కేంద్రముల చీఫ్ సూపరింటెండెంట్ల నుంచి తమ హాల్‌టిక్కెట్లను స్వయంగా తీసుకోవలెను.

మెట్రిక్యులేషన్ (పాత, కొత్త రెగ్యులేషనులు) :—

ప్రీయూనివర్శిటీ :—		6-4-1970	మ. 2 గం. నుంచి
	పార్టు I...	24-3-1970	ఉ. 8 గం. నుంచి
	పార్టు II...	26-3-1970	ఉ. 8 గం. నుంచి
	పార్టు III...	30-3-1970	ఉ. 8 గం. నుంచి
బి.ఎ., బి ఎస్‌సి, బి ఎసిసి (హోమ్‌సైన్సు), బి. కామ్ (రిసైజుడు రెగ్యులేషన్)			
మొదటి సంవత్సరాంతమున	పార్టు I...	14-4-70	ఉ. 8 గం. నుంచి
	పార్టు II...	18-4-70	
రెండవ సంవత్సరాంతమున	పార్టు I...	14-4-70	మ. 2 గం. నుంచి
	పార్టు II...	18-4-70	
మూడవ సంవత్సరాంతమున	పార్టు III...	24-3-70	మ. 2 గం. నుంచి
బి. ఎ., బి ఎస్‌సి, బి ఎసిసి. (హోమ్‌సైన్సు) బి కామ్ (మోడిఫైడ్ రెగ్యులేషన్స్)			
మొదటి సంవత్సరాంతమున	పార్టు I...	14-4-70	ఉ. 8 గం. నుంచి
	పార్టు II...	21-4-70	
మూడవ సంవత్సరాంతమున	పార్టు II...	24-3-70	మ. 2గం. నుంచి
ఓరియంటల్ కైటిల్ పరీక్షలు —		24-3-70	మ. 2 గం. నుంచి
మ్యూజిక్ లో డిప్లొమా పరీక్ష:—		6-4-70	మ. 2 గం. నుంచి
పి. యు. ఎల్ పరీక్ష ...		6-4-70	మ. 2 గం. నుంచి
మెడికల్ పరీక్షలు (I ఎం.బి.బి.ఎస్., II ఎం.బి.బి.ఎస్., ఫైనల్ ఎం.బి.బి.ఎస్.)		16-4-70	ఉ. 8 గం. నుంచి

యు. సర్కులర్ ఆఫీసు, వాల్తేరు,
తేది 30-1-70

ఎం గోపాలకృష్ణా రెడ్డి,
రిజిస్ట్రార్.

యు.పి.లో సంయుక్త పార్టీల సమన్వయం

శ్రీ గిరిధర్‌లాల్ నాయకత్వం

లక్నో, ఫిబ్రవరి 15 : ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు జనసంఘం, స్వతంత్ర సంయుక్త సోషలిస్టు పార్టీలతో కూడిన సమన్వయ సంఘం నిన్న రాత్రి అత్యవసర సమావేశం జరిపి, బి. కె. డి. నాయకుడు శ్రీ చరన్ సింగ్‌కు ఇదివరలో తాము ప్రకటించిన మద్దతు ఉపసంహరించుకున్నారు.

సమావేశానికి జనసంఘం నాయకుడు శ్రీ రామ్ ప్రకాశ్ అధ్యక్షత వహించారు.

ఆమోదించబడిన కనీస ఉమ్మడి కార్యక్రమం ప్రాతిపదికగా నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శ్రీ గుప్తా మంత్రి వర్గంలోని సీనియర్ మంత్రి శ్రీ గిరిధర్ లాల్‌కు మద్దతు ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది.

శ్రీ చరన్‌సింగ్‌కు ఇదివరలో ప్రకటించిన మద్దతు ఉపసంహరించుకున్నట్లు శ్రీ సి. బి. గుప్తా గవర్నర్‌కు తెలియజేసినట్లు తెలిసింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందు శ్రీ గిరిధర్‌లాల్‌ను ఆహ్వానించవలసిందిగా గవర్నర్‌ను ఆయన కోరారు.

ఈ నాలుగు పార్టీల నాయకులు నేడు గవర్నర్‌ను కలుసుకుని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమకు గల హక్కును వివరిస్తారు.

సి. పి. ఐ నాయకుడు ఉపేంద్ర సిన్హా వ్యాఖ్య

బి. కె. డి. కొత్త కాంగ్రెసు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ సి. పి. ఐ. నాయకుడు శ్రీ రమేశ్ సిన్హా ఇలా అన్నారు: చక్కెర మిల్లులజాతీయీకరణ పేదలకు భూముల పంపకంవంటి విషయాలపై ప్రధాన మంత్రి చేసిన విధాన ప్రకటనలను అమలు చేయడానికి వెంటనే పూనుకోవడం జరుగుతుందని రాష్ట్ర ప్రజలు ఆశిస్తున్నారు.

చరణ్ సింగ్ ప్రలోభం: ఆర్థికమంత్రి విమర్శ

ఆర్థిక మంత్రి శ్రీ రమన్ ఆచార్య ఇలా వ్యాఖ్యానించారు: విస్పష్టమైన పరతులు ప్రాతిపదికగా శ్రీ చరన్‌సింగ్ కాంగ్రెసులో ఒక ఒప్పందానికి వచ్చిన అనంతరం, ఆయన ప్రలోభపెట్టి, బయటకు లాగడం జరిగిందని ప్రతివారికి స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది.

"అయినప్పటికీ శ్రీ సింగ్ ప్రయత్నాలు శాసన సభ్యులు కొనసాగనివ్వరనీ, ప్రజాస్వామిక పక్షాలన్నీ సమిష్టిగా జరుపుతున్న కృషివల్ల రాష్ట్రానికి అభ్యుదయకరమైన సోషలిస్టు కార్యక్రమం, సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడగలవని ప్రజలకు నేను హామీ ఇస్తున్నాను.

మోహన్ లాల్ గౌతము శీతల విమర్శ

"ప్రపంచ రాజకీయ చరిత్రలోనే ఇలాంటి ద్రోహం అపురూపమైనదే. అని యు. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ మోహన్ లాల్ గౌతమ్ బి. కె. డి. కొత్త కాంగ్రెసు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందంపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

నాలుగు పార్టీల కూటమిలో చేరడానికి నిర్ణయించుకున్న శ్రీ చరన్‌సింగ్ పూర్తిగా స్టేటు ఫీరాయించారని ఆయన విమర్శించారు.

"శ్రీ చరన్‌సింగ్ ఏకైక కార్యక్రమం ముఖ్యమంత్రి కావడమే. ఇందిరా గాంధీవర్గం వారు ఆయనకు హామీ ఇవ్వకపోవడంతో మా మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే నిమిత్తం మాతో చేతులు కలిపేందుకు ఆయన సంసిద్ధులయ్యారు. ఇది రాజకీయ అవకాశవాదం తప్ప మరేమీకాదు. దీనితో ఇందిరా గాంధివర్గం బండారం బయట పడింది.

ఒక కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. నిర్ణయం

కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ ఆమర్ నాథ్ దూబే తాను కాంగ్రెసు పార్టీతో సంబంధం త్రెంచుకున్నట్లు ప్రకటించారు.

శాసన సభలో ఏవర్గంతోనూ సంబంధం లేకుండా తాను ఇండిపెండెంట్ సభ్యుడుగా ఉండదలచినట్లు శ్రీ దూబే నిన్న వారణాసిలో పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

—:o:—

ప్రాంతీయ సంఘం సమావేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం ఈనెల 10 వ తేదీన అసెంబ్లీ భవనంలోని అసెంబ్లీ హాలులో జరిగింది. శ్రీ జె. చొక్కారావు అధ్యక్షత వహించారు.

తెలంగాణ ప్రాంతంలో విద్యా సంస్థలలో ప్రవేశ నిబంధనల గురించి విద్యా విషయక ఉపసంఘం సమర్పించిన అయిదవ నివేదికను ప్రాంతీయ సంఘం పరిశీలించింది. చర్చల అనంతరం, నివేదికను, ఉపసంఘం సమర్పించిన మరొక నోట్‌ను కూడా ఆమోదించటం జరిగింది. అడ్మిషన్‌కు సంబంధించిన రిజర్వేషను నిబంధనలను అలాగే వుంచి కొన్ని స్వల్పమైన మార్పులు చేయబడినవి.

ఈ తరువాత సమావేశం తేది నిర్ణయించకుండా వాయిదా పడింది.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రితో రాజీ

గోవిందనారాయణ్ సింగ్ సంసిద్ధత

భోపాల్, ఫిబ్రవరి 15 : మంత్రివర్గంలో దామోదర్ సప్తత్తి ప్రాతినిధ్యం ఇవ్వడం ద్వారా పార్టీలో వర్గాల మధ్య రాజీకి తాను చేసిన సూచనను ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్ చరన్‌శుక్లా ఆమోదించక పోవడానికి కారణం లేదని మధ్యప్రదేశ్ కొత్త కాంగ్రెస్ శాసన సభాపక్షంలో తిరుగుబాటు వర్గం నాయకుడు శ్రీ గోవింద నారాయణ్‌సింగ్ వేడన్నారు.

ముఖ్యమంత్రి తన ప్రస్తుత పర్యటన నుంచి రాగానే ఫిబ్రవరి 18న ఇక్కడ తాను ఆయనను కలుసుకోగలనని, రాజకీయపు సర్దుబాట్లనుగురించి చర్చించగలనని శ్రీసింగ్ విలేఖరులకు చెప్పారు.

ముఖ్యమంత్రి పర్యటనకు వెళ్లబోతే ముందు నిన్నఇక్కడ తాను ఆయనను కలుసుకున్నానని, పార్టీ ప్రస్తుత నాయకత్వంలో మార్పుతీసుకురానని తాను ఆయనకు హామీ ఇచ్చానని ఆయన అన్నారు.

అయితేతనదృష్టిలో వున్నరాజీసూత్రాన్ని గురించి తాను ముఖ్యమంత్రికి చెప్పలేదని శ్రీ సింగ్ అంగీకరించారు.

ప్రస్తుతం ఉన్న పార్టీలోని అంతః కలహాల నివారణకు ముఖ్యమంత్రిగాని శ్రీ డి. పి. మిశ్రాగాని తాను సూచించిన దానికంటే మంచి సూత్రాన్ని సూచిస్తే, దానిని తాను తప్పక ఆమోదించ గలనని శ్రీసింగ్ అన్నారు.

నా సూత్రాన్ని గురించి నేను పట్టుబట్టడంలేదు. కావలసిన దేమంటే సర్దుబాట్లు చేసుకోవడం ప్రాతిపదిక రాజీ దృష్టిలో నైనను నా సూచన చేశాను. రాజీ కావాలని నేను చిత్తశుద్ధితో కోరుతున్నాను. అది సాధించబడగలదని విశ్వసిస్తున్నానను అని ఆయనచెప్పారు.

మంత్రివర్గం పునర్నిర్మాణం విషయంలో నిన్న తాను సూచించిన సూత్రాన్ని శ్రీ సింగ్ పునరుద్ఘాటిస్తూ ఇంత వరకుముఖ్యమంత్రిని తొలగించాలని కోరుతున్నవారు, ఇపుడు రాజీ దోరణిలో ఉన్నారని, ఒకవర్గం రాజీకి సిద్ధపడితే, మరొక వర్గం కూడా ముందుకు రావలని ఆయన అన్నారు. వారు అధికారంలో వాటా కోరుతున్నారు. వారికి ఇవ్వవలసినదని ఎందుకు ఇవ్వరు? అని ఆయన ప్రశ్నించారు.

—:o:—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : ముడి చమురు పీపా ఒకటింటికి 1.28 డాలర్లకు దిగుమతి చేసుకొనడానికి కాంట్రాక్ట్స్ కంపెనీ నిర్బంధంగా అంగీకరించినట్లు అధికారికంగా తెలియవచ్చింది. ఈ నిర్ణయాన్ని 1970 ఫిబ్రవరి 1వ తేదీనుంచి అమలు చేయడానికి అది అంగీకరించింది.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ. 7.00 మ. 1.50, సా. 7.00. ఆంగ్లంలో వార్తలు ఉ. 6.40, 8.15 మ. 1.30, సా. 6. రా 9.00 10.30

మంగళవారం, ఫిబ్రవరి 17

హైదరాబాదు-ఎ

405.4 మీ

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 విజయవాడ వరె 7.45 సంకీర్తనం 8.30 విజయవాడ వరె

మ. 11.45 పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 పనివారాలు 1.40 చిత్రసీమ 2.00 లలిత సంగీతం

సా. 5.55 ప్రసార విశేషాలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 పద్యపఠనం 7.30 లలిత సంగీతం 7.45 వార్తాప్రవాహిని 8.00 మీరు కోరిన పాటలు 8.30 లయవిన్యాసం 8.45 గానసుధ 9.15 సంకీర్తన 9.30 చిత్రం 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప 333.3 మీ
విశాఖపట్నం 322.6 మీ

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 మంగళ సంగీత 7.00 మీరాపన్నే

మ 2.00 శాస్త్రీయ సంగీతం 2.20 శాస్త్రీయ సంగీతం

రా. 8.25 వాద్య సంగీతం 9.00 చిత్రగీతాలు 10.00 మీరా పన్నే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తి ముక్తావళి 7.15 వయొలిన్ 7.45 సంగీత శిక్షణ

మ. 11.45 పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 పనివారాలు 1.40 పనిపాటలు

సా. 5.30 వయొలిన్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.25 వ్యవసాయదారులకు 6.30 కబ్బలత 7.15 పంటసీమలు 7.45 రేడియో వార్తాప్రవాహిని 8.00 యువజనుల సమస్యలు 8.25 ఉర్.ఉర్.జాపా 9.15 సంకీర్తన భక్తి చిత్రం 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత స్తుతం 7.30 అఖిలభారత రూపక కార్యక్రమం 8.00 వాద్య సంగీతం 8.15 కమలా శాస్త్రి 8.45 గీతసంజరి 9.15 వీణ 9.45 సీతాలక్ష్మి వరసింహారావు 10.30 పామాలై

మ. 12.00 వీణ 12.30 ఆర్. గోపాలన్ 1.30 చిత్రగానం 1.40 గోపి

సా. 5.30 సంగీత పాఠం 6.00 మెల్లిపై 6.30 బ్రహ్మీద 6.45 గానం 8.00 పుస్తక సమీక్ష 8.15 గూడకం 9.15 క్లారినెట్ 11.00 జనగణమన.

నంద్యాల పురపాలక సంఘము

1965 వ సం॥వు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము

సెక్షన్ 81, 83 మరియు 85 ననుసరించి

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం యేమనగా 1965వ సం.వు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము సెక్షను, 81, 83 మరియు 85 ననుసరించి సదరు చట్టము క్రింద జారీచేయబడి నేటివరకు వివరింపబడిన నియమాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు 18—9—69వ తేది 749MA నెంబరు ఉత్తరువులోగల ఆదేశానుసారముగా నంద్యాల మున్సిపాలిటీలో గల ఇండ్లు, భూములపై యీ క్రింద సూచించిన రేట్ల ప్రకారము 1—4—1970 తేది నుండి సంవత్సరమునకు అద్దెవిలువ (capital value) ప్రాతిపదికపైనను మరియు అద్దెవిలువ వగైరా ప్రాతిపదికపైనను విధించుటకు నంద్యాల పురపాలక సంఘం వారు 4—2—70వ తేది 706 నెంబరుగల తీర్మానమును తీర్మానించియున్నారు.

ప్రత్యేకముగా వ్యవసాయపు నిమిత్తము ఉపయోగింపబడు భూములపై పన్ను విధించుటకు ప్రభుత్వమువారు 21—5—69 తేది 272 నెంబరుగల వుత్తరువును జారీచేసియున్నారు.

ఇండ్లి పన్ను (A)

స్వంతదారుడు తానే స్వయముగా ఆక్రమించుకొనియున్న ఇండ్లు, వాటిచేత ఆక్రమింపబడి మరియువాటివి అమరింపబడియున్న మూలధనపు (capital value) ప్రాతిపదికపై సంవత్సరమునకు పన్ను.

మూలధనపు విలువ	సం.నకు మాటికి	సాధారణ పనులకు పన్ను	మంచినీటి సరఫరా పన్ను	మురికినీటి కాలువ పన్ను	పారిశుధ్యపు పన్ను	విద్యుచ్ఛక్తి పన్ను
1000 వరకు	0.80%	0.34%	0.14%	0.06%	0.06%	0.12%
1001 నుండి 15000 వరకు	1.00%	0.43%	0.18%	0.07%	0.08%	0.14%
15001 నుండి 30000 వరకు	1.20%	0.52%	0.22%	0.08%	0.09%	0.17%
30001 నుండి 60000 వరకు	1.40%	0.60%	0.25%	0.10%	0.11%	0.20%
60001 నుండి 100000 వరకు	1.60%	0.68%	0.28%	0.12%	0.12%	0.24%
100001 నుండి 200000 వరకు	1.80%	0.77%

బీహార్ గవర్నర్ పునరాలోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: బీహార్ గవర్నర్ శ్రీ విష్ణువంశమంగో నిన్న రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి గురించి రాష్ట్రపతికి రెండవ నివేదిక పంపినట్లు విశ్వసనీయంగా తెలియవస్తుంది. నివేదిక స్వరూపస్వభావాలు వెల్లడి కాలేదు. రాష్ట్రంలో మరో ఆరు నెలపాటు రాష్ట్రపతి పాలన వుండాలని సిఫారసు చేస్తూ మొదట రోజా క్రితమే శ్రీ శమంగో ఒక నివేదిక రాష్ట్రపతికి పంపారు.

శాసనసభ రెండవ నివేదికను పంపడాన్నిబట్టి గవర్నర్ పరిస్థితి గురించిపునరాలోచనలోపడ్డారని రాజకీయపరిశీలకులు అర్థం చెబుతున్నారు.

మా. వి. డి. నాయకులు నిన్న ఉదయం [illegible] శ్రీ ఉపేంద్రనాథ్‌వర్మ(రాష్ట్ర మా. ఎస్. పి. అధ్యక్షుడు) ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.

భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ 14వ తేదీ రాత్రి విజయవాడలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించినప్పటి దృశ్యాలు.

కొత్త కాంగ్రెస్‌తో బి. కె. డి. పొత్తు

యు.పి.లో ప్రభుత్వ స్థాపనకు అన్ని అంశాలపై ఒప్పందం

లక్నో, ఫిబ్రవరి 15: ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటుచేసే నిమిత్తమై కొత్త కాంగ్రెస్, భారతీయ క్రాంతిదళ్ పార్టీలమధ్య సంపూర్ణమైన అంగీకారం కుదిరినట్లు ప్రకటించారు.

ఈ అంగీకారం గురించి పత్రికలవారు బి. కె. డి. అధ్యక్షుడు శ్రీ చరన్‌సింగ్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రాలు ఏక కాలంలో ప్రకటనలు జారీ చేశారు. గత రెండు రోజులుగా శ్రీ డి. పి. మిశ్రా లక్నోలోనే వుండి పంప్రదింపుల లో కీలకపాత్ర వహించారు

ఈ విషయమై నేడు శ్రీ చరన్‌సింగ్ ఉత్తరప్రదేశ్ కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాటి ఒక సంయుక్త ప్రకటన చేస్తారు.

రాష్ట్ర భారతీయ క్రాంతిదల్ కార్యవర్గం శాసనసభాపక్షం నిన్న జరిపిన సంయుక్త సమావేశంలో ప్రస్తుత పరిస్థితులలో ఎటువంటి చర్యనైనా గైకొనటానికి శ్రీ చరన్‌సింగ్‌కు అధికారం యివ్వబడింది.

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు విషయములో వివిధ పక్షాలతో జరిపిన సంప్రదింపులు, వాటి వైఖరి గురించి సమావేశంలో వివరించిన అనంతరం సంపూర్ణాధికారాన్ని శ్రీ చరన్‌సింగ్‌కు యిచ్చారు

శ్రీ చరన్‌సింగ్ విలేకరులతో ప్రసంగిస్తూ "ఇప్పుడు పార్టీ నాకు పూర్తి అధికారం యిచ్చింది. పార్టీ శ్రేయస్సు రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా అవసరమైన ప్రకారం వ్యవహరిస్తాను.

శ్రీమతి సిన్హా 16 వ తేదీ ఉదయం 11–30 గంటలకు ఏలూరు చేరుకొంటారు. రాత్రి 7 గంటలకు కాకినాడలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

17 వ తేదీన కాకినాడ లయన్స్ క్లబ్ సమావేశంలో మాట్లాడతారు ఆ మధ్యాహ్నం అనకాపల్లి వెళ్ళి కార్యకర్తల సభలో పాల్గొంటారు. 4–30 గంటలకు విశాఖ చేరుకొంటారు. 6–30 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు. 18 వ తేదీన విజయనగరం వెళ్ళి తిరిగి విశాఖ వస్తారు. అక్కడనుంచి హైదరాబాద్ చేరుకొంటారు.

చర్య గైకొంటాను అని అన్నారు.

ధులిమాయే పేర్కొన్న

భువనేశ్వర్, ఫిబ్రవరి 15: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని చేజిక్కించుకోవటమే శ్రీ చరన్‌సింగ్ లక్ష్యంగా కనుపడుతున్నదని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే నన్నిచ్చట విలేకరులతో ప్రసంగిస్తూ విమర్శించారు.

ఉత్తర ప్రదేశ్‌లో తమపార్టీ భారతీయ క్రాంతిదల్‌కు బేషరతుగా మద్దతు యిచ్చే ప్రశ్న లేనే లేదని ఆయన ప్రకటించారు. కనీస కార్యక్రమం ప్రాతిపదికగానే తమ పార్టీ ఎవరికైనా మద్దతు యివ్వగలదని శ్రీ చరన్‌సింగ్‌కుమద్దతు యివ్వగలమని హామీ యివ్వలేదని శ్రీ లిమాయే పేర్కొన్నారు.

చరణ్ సింగ్‌తో బనార్సీదాస్ చర్చలు

లక్నో, ఫిబ్రవరి 15: ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బనార్సీదాస్ నిన్న ఉదయం శ్రీ చరన్‌సింగ్‌తో రెండు గంటల సేపు అర్థిక కార్యక్రమం గురించి ముఖ్యంగా ఆరుంబాకిన ఎకరాల కమతాల పరకు భూమి ఇవ్వ రద్దు గురించి చర్చలు జరిపారు

చర్చల అనంతరం ఆయన విలేకరులతో ప్రసంగిస్తూ తమ ప్రతిపాదనను శ్రీ చరన్‌సింగ్ అంగీకరించగలరని ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ తమపార్టీనుండి శ్రీ చరన్‌సింగ్‌ను ఎవరూ దూరం చేయలేదని కూడా ఆయన పేర్కొన్నారు.

కొత్త కాంగ్రెసు, భారతీయ క్రాంతిదల్ పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం వివరాలు తెలియలేదు. అయితే పస్తుతానికి శ్రీ చరన్‌సింగ్ నాయకత్వంలో గల మంత్రి వర్గాన్ని బలపర్చటానికి కొత్త కాంగ్రెసు అంగీకరించిందనీ, ఆ తరువాత మంత్రి వర్గంలో త్రిపాటి వర్గం చేరగలదనీ తెలుస్తున్నది.

ఇందిరాగాంధి సోషలిస్టు నినాదాలు రాజకీయ ప్రేరితం

సామాన్య ప్రజానీకానికి వీటివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని విజయవాడ బహిరంగ సభలో శ్రీ వాజ్‌పాయ్ విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 15:

"నేడు సోషలిజం ఒక నినాదం అయింది. ఆర్థిక దృష్టితో కాక రాజకీయదృష్టితో సమస్యలను పరిశీలించడం జరుగుతున్నది. భరణాలరద్దు, సాధారణభీమా, బ్యాంకుల జాతీయం వల్ల సామాన్య ప్రజల ఆర్థికపరిస్థితి ఎంతమాత్రం మెరుగుపడదు. సామాన్య పేద ప్రజానీకానికి తిండి, బట్ట వసతి సౌకర్యాలు కల్పించాలి. కాని ఇందిరాగాంధి ప్రభుత్వం విధానాలు పేరికి ఎంతమాత్రం ఉపయోగకరంగా లేవు" అని భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీవాజపాయ్ నిన్న ఇక్కడ తీవ్రంగా విమర్శించారు.

ఇందిరాగాంధి సోషలిస్టు నినాదాలు రాజకీయప్రేరితమైనవి. సిద్ధాంతపరమైనవికావు. ప్రభుత్వంపైనేకాక కాంగ్రెస్ సంస్థపై కూడా అధికారం చెలాయించాలన్నదే ఆమె అని ఆయన అన్నారు.

ఇందిరాగాంధి తాను సోషలిస్టు అని అంటోంది. [illegible] గొప్పసోషలిస్టు, ఆశోక్ [illegible] కేరాజాదినేస్ సింగ్‌కంటేపెద్ద సోషలిస్టు ఆయన వర్ణించారు.

[illegible] సాయంత్రం గాంధిజీ మున్సిపల్ [illegible] ఆవరణలో జరిగిన పెద్ద బహిరంగ సభలో శ్రీ వాజపాయి ప్రసంగిస్తూ [illegible] తోటి అన్ని రంగాలను [illegible] చేసుకుంటే వ్యక్తి [illegible] శక్తి ప్రభుత్వంచేతిలో [illegible] కార్మికులచేతులలో వుండడంకూడా [illegible] పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడిదారులు [illegible] ప్రభుత్వం అదుపు [illegible] ప్రభుత్వాన్ని ఎవరు అదుపుచేస్తారు.

"పెట్టుబడిదారీ విధానానికి, ప్రభుత్వ [illegible] జనసంఘ్ వ్యతిరేకం. ప్రభుత్వ [illegible] రంగాల మధ్య సర్దుబాటు తాపు [illegible] రెండు సమన్వయంతో పారిశ్రామిక [illegible] శక్తి చేయాలి.

[illegible] సోషలిజం ఒక నినాదం అయింది. [illegible] దృష్టితోకాక రాజకీయ దృష్టితో సమస్యలు పరిశీలిస్తున్నారు. భరణాలరద్దు, సాధారణభీమా, బ్యాంకులజాతీయంవల్ల సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితి మార్పుచెందే [illegible] లేదు. వారికి తిండి బట్టవసతి, విద్య [illegible] కలిగించాలి. 1972 నాటికి పేదిని [illegible] జనసంఘ్ ప్రభుత్వాన్ని కోరు[illegible]

22 ఏండ్ల పాలనలో కాంగ్రెసు ఏమి [illegible] కోల్పోయింది. కాంగ్రెస్ శక్తి అంతా [illegible] అంతమయింది.

జనసంఘ్, ఆర్థిక, రాజకీయ సామాజిక మార్పులన్నీ సాధించాలని వాంఛిస్తూ [illegible] రంగంలో ప్రవేశించింది.

నేడు ప్రజాస్వామ్యానికి తీవ్రప్రమాదం వచ్చింది. దీనిని ప్రజలంతా ఏకశక్తితో పరిరక్షించాలి.

ఆస్తిహక్కుఅనేది ప్రాథమిక హక్కునుంచి తొలగించాలని తలపెట్టారు. తలపెట్టిఅంటే తలతీయాలిఅన్నట్లు వుంది ఈ పద్ధతి. అలాంటి తెలివితక్కువపనిజరపడంలేదు. మన రాజ్యాంగంలో వ్యక్తిహక్కు అనేది ప్రాథమిక హక్కుల్లోరూపంలో వుంది. వ్యక్తికి ఆస్తి సంపాదించుకునే అధికారం వుంది. వ్యక్తిఆస్తిపై ప్రభుత్వానికి కొన్ని నియమాలు విధించే అధికారంవుంది. కాని అది పరిహాసకరంగావుండాలి.

ప్రధాని ప్రగతివాదిగా ప్రచారం చేసుకొన దానికి బ్యాంకులు జాతీయంచేసింది బెంగుళూరు కాంగ్రెస్ మహాసభలో ఆమె బ్యాంకుల జాతీయాన్నిగురించి వివరంగా చెప్పలేదు. అవసరమైతే 3 లేక 4 బ్యాంకులు జాతీయం చేద్దాం సామాజిక అదుపు కట్టుదిట్టం చేద్దామనిఅన్నది. కాని ఢిల్లీచేరేటప్పటికి 14 బ్యాంకులు ఆలోచనపోయి 4 బ్యాంకులు అయ్యాయి. ఈ చర్య సక్రమమని నిరూపించుకొనడానికి మొరార్జీ రాజీనామా ఆమె దింపింది.

రాష్ట్రపతి పదవికి అభ్యర్థికి శ్రీ సంజీవరెడ్డిని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది. ఆమెకు యిది ఇష్టం లేదు. ఆ తర్వాత సంఘటనలు నేను పునరావృతం చేయవలసిన పనిలేదు. ప్రధాని కమ్యూనిస్టు, డి. ఎం. కె., అకాలీదల్, ముస్లింలీగ్‌వంటి పార్టీల సహాయంతో ప్రభుత్వం నడుపుతోంది.

జనసంఘ్ మత [illegible] అని ఇందిరాగాంధి ఆరోపించింది ముస్లింలీగ్ మత [illegible]? అనలు సత్యం ఏమిటంటే రాష్ట్రపతి ఎన్నిక విషయంలో నిజలింగప్పకంటే ముందు నాతో ఆ విషయమై మాట్లాడినది ఇందిరాగాంధి. ఇందిరాగాంధికి శ్రీ వి.వి.గిరికి కూడా ఇష్టం లేదు. జగజ్జీవనరాం సంగతి ఏమిటని అడిగాను 10 ఏండ్లు పన్ను చెల్లించనివారిని ఏలా చేస్తామన్నది. జయప్రకాశ్‌గురించి అడిగాను. ఆయనను విశ్వసించలేమని అన్నది. స్వరన్ సింగ్‌ను రాష్ట్రపతిని చేయాలని ఆమె అనుకున్నది.

కాని పార్లమెంటరీ బోర్డు జగజ్జీవనరాం పేరు ఆమోదించకపోవడంతో గిరినిరంగంలోకి తెచ్చింది.

నేడు ఇందిరాగాంధిమై మారు, యు. పి. గుజరాత్ ప్రభుత్వాలను పడగొట్టాలని యత్నిస్తున్నది. కాని బెంగాల్ విషయం మాట్లాడ లేదు. నేడు బెంగాల్‌లో ఏమి జరుగుతోంది. హత్యలు, హింసాకాండ, ప్రజాస్వామ్యనాశనమయే పరిస్థితి ఏర్పడింది. అయినా వాటిని సహించి వూరుకోంది ఇందిర.

కమ్యూనిస్టులు

ప్రధానితో చేతులుకలిపిన కమ్యూనిస్టు పార్టీ ప్రమాదకరమైనదిగా తయారైంది. ఈ మధ్య ఇందిరాగాంధి బెంగాల్ పర్యటించిందికాని అక్కడి హత్యాకాండనుగురించి ప్రస్తావించలేదు. జనసంఘ్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నది.

జాతీయీకరణ

పాట్నాసభలో భారతీయ జనసంఘ్ బారతీయకరణను గురించి తీర్మానంచేసింది ప్రధాని దీనికి వ్యతిరేకిస్తోంది. ఇది ముస్లిం వర్గానికి చెందినదికాదు. యావద్భారత ప్రజలకు చెందినది. దేశంలో అనేక మతాలవారున్నారు. అనేక ప్రాంతీయులున్నారు. జనసంఘ్ చెప్పేదివాటిపై అభిమానాలకు అతీతంగా భారతీయం కావాలని.

అల్ప సంఖ్యాకవర్గాల హక్కుల పరిరక్షణ

భాష, మత అల్పసంఖ్యాక వర్గాలు జనసంఘాన్నిగురించి భీతిచెందనవసరంలేదు. వారి న్యాయసమ్మతమైన హక్కులు పరిరక్షించబడతాయి.

కాని భారత్‌లోవుంటూ పాకిస్తాన్‌జిందాబాద్‌అనడం, మాహోను పూజించడం, చెకోస్లోవేకియా దండయాత్రను ప్రశంసించడం జనసంఘ్‌కు సహించదు. ఇతర దేశాలపై వ్యామోహం పెంచాలన్నది జనసంఘ్‌వాదన.

స్వావలంబన సృష్టి

21 ఏళ్ళ స్వరాజ్యకాలంలో దేశాన్ని స్వావలంబన, స్వతంత్రపై ఆధారపడేట్టు చేయలేకపోయారు. ఇంకామనం అమెరికా, రష్యాలపై ఆధారపడే ఆలోచనలోనే వున్నాం. భారతీయత అంటే స్వావలంబన, స్వాభిమానం పుష్టివంతమైన జాతినిర్మాణం. అమెరికా రష్యాలపై ఆహారం ఆస్త్రాలకోసం ఆధారపడడం భారతీయతకాదు.

స్వరాజ్యాన్ని పాండాక అనేకవేల చదరపుమైళ్ళ మనం కోల్పోయాము. 36 వేల చదరపుమైళ్ళ పాకిస్తాన్, 22 వేల చదరపుమైళ్ళచైనా ఆక్రమించుకొనివున్నవి. చైనా, పాకిస్తాన్‌లతో యుద్ధాన్ని జనసంఘ్ కోరడం లేదు. స్నేహాన్ని కోరుతుంది. కానిఇది ఇరువర్గాలు కోరుకోవాలి. ఒకవేళచైనా, పాకిస్తాన్‌లు యుద్ధానికిదిగితే మనం సిద్ధంగా వుండాలి.

ఆహార సమస్యకు సంబంధించి రైతులకు సరిలయిన సౌకర్యాలు కల్పిస్తే దారిద్ర్యంలో బాధపడే అవసరమే లేదు. ఈనాటికి కూడా మన పొలాలు వర్షంపైనే ఆధారపడి వున్నాయి. సక్రమమైన నీటివనరులు కల్పించాలి. వెంటనే భూ సంస్కరణలు అమలు జరిపేందుకు మిగులు భూమి నంపిణిచేయాలి.

తెలంగాణా సమస్య

మేము ఎన్ని ప్రయత్నము మాత్రదేశం కోసం జీవిస్తాం, దానికోసం మరణిస్తాం, వండిఘర్‌కోసంకాదు, తెలంగాణా కోసంకాదు తెలంగాణాకు న్యాయం జరగడం అవసరంకాని ఇంతకంటే ఆంధ్రప్రదేశ్ అఖండభారత్ అన్న భావంగొప్పది. చండీఘర్ సమస్య ఒకప్రక్క, తెలంగాణా సమస్య మరోప్రక్క. బెల్గాం కూడా సమస్యకావచ్చు. దేశం చిన్నాభిన్నమవుతుంది. దేశ సమస్య సమైక్యత పరిరక్షణ జనసంఘ్ లక్ష్యం.

ఈ సభకు డాక్టర్ బి. వి. రంగారావు అధ్యక్షత వహించారు. శ్రీ బాయన అప్పారావు స్వాగతం చెప్పారు. శ్రీ పి. వెంకట్రావు స్వాగత పత్రం చదివారు. శ్రీ శ్రీ భరతశాస్త్రి కృష్ణాజిల్లా జనసంఘ్‌తరపున 7,116 రూపాయల నిధిని శ్రీ వాజపేయీకి సమర్పించారు. వివిధ సంస్థల తరపున శ్రీ వాజపేయీకి పూలదండలు సమర్పించారు.

పరిశ్రమల విషయంలో తక్కువపెట్టుబడిలో ఎక్కువమందికి ఉపాధికల్పించే పారిశ్రామికీకరణ చేపట్టాలి. నిరుద్యోగాన్ని నిర్మూలించి నిరుద్యోగులకు ఉపాధికల్పించే భారీ కార్యక్రమాలు చేపట్టాలి. యంత్రీకరణ కంప్యూటర్లకు జనసంఘ్ వ్యతిరేకిస్తున్నది.

రాష్ట్ర ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లు

అసెంబ్లీలో మంత్రి వెంగళరావు ప్రతిపాదన

వృత్తివీరుల స్వాతంత్ర్యచిహ్నంపై సభ

(ఆంధ్రప్రతిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 15;

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న రాష్ట్ర శాసనసభలో ఆంధ్రప్రదేశ్ ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లును ప్రవేశపెట్టారు. ఆ తర్వాత సభ సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు వాయిదాపడింది.

అంతకు ముందు సభలో ఎనిమిది ప్రధాన తీర్మానాలు ప్రవేశపెట్టబడ్డాయి. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సభా వ్యక్త స్థానంలో వున్నారు.

తెలంగాణా పృతివీరులకు స్మారక చిహ్నాల నెలకొల్పడం విషయమై హైదరాబాద్ కార్పొరేషన్ వారు జనవరి 17 న చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం రద్దు చేయడం గురించి శ్రీయుతులు పి. నరసింగరావు, ఎం. ఎం. హాషిమ్, టి. అంజయ్య, బద్రీ విశాల్ పిట్టీ, జి. రామారావు, ఎం మాణిక్యరావు, శ్రీమతి జె. తత్వారీబాయ్ ప్రవేశపెట్టిన తీర్మానం పై కొంతసేపు కొందరు ప్రసంగించిన మీదట మునిసిపల్ పరిపాలనా శాఖా మంత్రి సమాధానం చెప్పకుండానే సభాపతి అనుమతితో శ్రీ వి. బి. రాజు సూచనప్రకారం సభ సోమవారం నాటికి వాయిదాపడింది.

ఈ తీర్మానం సావధానంగా సాకల్యంగా ఆలోచించవలసి వున్నదని, తొందర పడడం వల్ల అంతగా ప్రయోజనం వుండదని, శ్రీ వి. బి. రాజు అన్నారు. సభ్యులు ప్రసంగిస్తుండగా హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు, "ఇది సావధాన తీర్మానమా? వర్చా?;; అని ప్రశ్నించారు.

అంతట తెలంగాణా బహుసంఘటన సభ్యులు కొందరు లేచి శ్రీ వెంగళరావును "నీనే పనికిమాలకుడువు;; అని బిగ్గరగా విమర్శించారు. "మోరే కారకులు ;; అని శ్రీ వెంగళరావు ప్రత్యుత్తరమిచ్చారు.

తెలంగాణా ప్రజలలో అసమ్మతి వున్నప్పుడు దానిని సర్దుబాటు చేయడానికిప్రయత్నించకుండ దానిని యింకా రేకెత్తిస్తూన్నారని సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వం ఈ నెల 23 వ తేదీలోగా తమ చర్యను ఉపసంహరించుకోనకపోతే, హైదరాబాద్ పౌరులు ప్రభుత్వం అంగీకరించినా అంగీకరించకపోయినా, ఆ స్థలాలో స్మృతి చిహ్నాలను నెలకొల్పుతారని వారు హెచ్చరించారు.

శ్రీ బద్రివిశాల్‌పిట్టి మాట్లాడుతూ ఈ విషయంలో కార్పొరేషన్‌కు, మునిసిపల్ పరిపాలనా శాఖ కమీషనర్‌కు జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు చదివి వినిపించారు. శ్రీమతి తత్వారీబాయ్ కూడా మాట్లాడారు. ఈ ప్రసంగాల్లో కొంత ఉద్రిక్తత ద్యోతకమయినది.

రాజస్థాన్ పాఠశాల విద్యార్థి హత్య

జైపూర్‌లో ఉద్రిక్తత

జైపూర్, ఫిబ్రవరి 15: రాజస్థాన్ కళాశాల విద్యార్థి శ్రీ దిలీప్‌సింగ్ నిన్న రాత్రి ఎస్. ఎం. ఎస్. ఆసుపత్రిలో మరణించాడు.

వివేకానంద హాస్టల్ విద్యార్థి అయిన శ్రీ దిలీప్‌సింగ్ పరిస్థితి నిన్న సగలు విషమ రూపం ధరించింది. దాంతో విద్యార్థులలో ఉద్రిక్తత పెరిగింది. ఈ పరిస్థితి దృష్ట్యా సాయుధ పోలీసు దళాలను ప్రభుత్వం అప్రమత్తం కావించింది.

పోలీసులు నగరంలోని కూడలి ప్రాంతాలలో కాపలా కాస్తున్నారు. ఫిబ్రవరి 3 దిలీప్‌సింగ్ ఒక దాడికి గురియై గాయపడ్డాడు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: జైపూర్‌లో ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా రాష్ట్రపతి జైపూర్ పర్యటన వాయిదా పడింది.

నిజలింగప్ప ఊరేగింపులో లాఠీచార్జి

బెల్గాం, ఫిబ్రవరి 15: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను ఊరేగింపుగా తీసుకు వెళుతుండగా నిన్న ఇరుపక్షాల వల్లబెంబాలు ప్రదర్శించిన మహారాష్ట్రులకు, ఊరేగింపునకు అండగా వున్నవారికీ యుద్ధ కొట్లాటలు జరిగినందున పోలీసులు వదేవదే లాఠీచార్జీ చేశారు

ఉక్కు టోపీలు ధరించిన పోలీసులు లాఠీలకు రాళ్ళు దెబ్బలు కూడా తగిలాయి.

హోసూరులోని ఆంధ్రులు, తమిళుల మధ్య మైత్రి సాధన

తమిళనాడు ముఖ్యమంత్రి హామీ: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మంత్రి పి. వి. వెలుడి

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: తమిళనాడు రాష్ట్రంలోని హోసూరు తాలూకాలో మూకుమ్మడిగా ఆంధ్రులను అకారణంగా వారిపై లాఠీచార్జీ చేయటం శాసనసభలో సర్వశ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, టి. సి. రాజన్, తెచ్చిన సావధాన తీర్మానానికి ముఖ్యమంత్రి తరపున విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానమిస్తూ ఈ విషయమై తమిళనాడు ముఖ్యమంత్రికి ప్రాయడం జరిగిందని, వారివద్దనుండి సమాధానం వచ్చిందని తెలియజేసి ఆ ఉత్తరంలోని విషయాలను సభవారికి తెలియచేశారు. హోసూరులో ఆంధ్రులకు గౌరవ రక్షణలు కాపాడడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోగలదని హామీ యిచ్చారు.

గడచిన డిశంబరు 16వ తేదీనహోసూరులో తెలుగుభాష మాట్లాడేవారిపై పోలీసుల అత్యాచారంగురించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తమకొక టెలిగ్రాం అందజేశారని వెంటనేయీ ఆరోపణను విచారించి వేరుస్థలాలపై తగు చర్య తీసుకొని అవసరమైనచర్యలుకలపటానికి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి వ్రాశామని ఆ సమాధానంలో పేర్కొన్నారు. అక్కడ తెలుగు వారిలో విశ్వాసం కలిగించి స్నేహపూర్వాభావాలు పెంపొందించేందుకు తగిన కృషి చేయవలసిందిగా కూడా కోరామనికూడా తెలియ జేశారు. దానికివారి దగ్గరనుంచి సమాధానం వచ్చిందని ప్రస్తుత పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదని, హోసూరులో తెలుగు తమిళప్రజలమధ్య స్నేహపూర్వాభావాలు పెంపొందించడానికి చేయవలసినదంతా చేస్తామని శ్రీ కరుణానిధి హామీ యిచ్చారని తెలియజేశారు.

ఈ లేఖలోని విషయాలను చదివి వినిపించిన తరువాత విద్యామంత్రి ప్రసంగిస్తూ విద్యాసౌకర్యాల విషయంలో భాషాల్పసంఖ్యాకుల విద్యాసౌకర్యాలుకొనసాగింపబడతాయని స్పష్టం చేశారు.

ఆంధ్ర శ్రీమతి తారాకేశ్వరీ సిన్హా పర్యటన వివరాలు

విజయవాడ, ఫిబ్రవరి 15: యువజన కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి తారాకేశ్వరీ సిన్హా ఆంధ్రలో ఈ క్రింది కార్యక్రమం ప్రకారం పర్యటిస్తారు.

శ్రీమతి సిన్హా 16 వ తేదీ ఉదయం 11–30 గంటలకు ఏలూరు చేరుకొంటారు. రాత్రి 7 గంటలకు కాకినాడలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

17 వ తేదీన కాకినాడ లయన్స్ క్లబ్ సమావేశంలో మాట్లాడతారు ఆ మధ్యాహ్నం అనకాపల్లి వెళ్ళి కార్యకర్తల సభలో పాల్గొంటారు. 4–30 గంటలకు విశాఖ చేరుకొంటారు. 6–30 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు. 18 వ తేదీన విజయనగరం వెళ్ళి తిరిగి విశాఖ వస్తారు. అక్కడనుంచి హైదరాబాద్ చేరుకొంటారు.

బ్యాంకుల జాతీయంపై కొత్త ఆర్డినెన్సు తెవడం శోచనీయం

శ్రీ వాజ్‌పాయ్ విమర్శ: ఇది కూడా నిలబడగలదా తాసంభావించడంలేదనిపిస్తుంది

విజయవాడ, ఫిబ్రవరి 15:

14 బ్యాంకుల జాతీయీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మన్నించక కేంద్ర ప్రభుత్వం మరొక ఆర్డినెన్సు జారీచేస్తూ, తీసుకున్న చర్యను జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ వాజ్‌పాయి నిన్న తీవ్రంగా విమర్శించారు.

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగసభలో శ్రీ వాజపాయి ప్రసంగిస్తూ 14 బ్యాంకుల జాతీయకరణ చట్టంచెల్లనేరదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మన్నించి వుండడానికిబదులు ఇందిరాగాంధి ప్రభుత్వం మళ్ళీ ఆర్డినెన్సుచేసి ఇక్కడ్రణకు పూనుకున్నదని అన్నారు.

పార్లమెంటు మరి ఆరు రోజులలో సమావేశంకానున్నది. ఈ ప్రముఖ సమస్యపై పార్లమెంటు చర్చించవలసిన సంప్రదాయానికి విరుద్ధంగా ఆర్డినెన్సు జారీచేయడం శోచనీయం. ఒక వేళ ఆ ఆర్డినెన్సుకూడా సవాలు కేయబడి సుప్రీంకోర్టు కొట్టివేస్తే ప్రభుత్వమేమి చేస్తుంది. అప్పుడు ఇందిరాగాంధి ప్రభుత్వం రాజీనామా చేయటంతప్ప మార్గం లేదు అని శ్రీ వాజపేయీ అన్నారు.

శ్రీ వాజపేయీ ఇంకా యిలా అన్నారు. "సుప్రీంకోర్టు ఆర్థిక సామాజిక మార్పుకు అటంకంగా వుందని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పార్లమెంటుకు, సుప్రీంకోర్టుకు మధ్య వివాదం రేకెత్తించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇది విచారకరం. పార్లమెంటు సర్వోత్తమమైనది. దానిఅధికారం సుప్రీంకోర్టు ప్రశ్నించలేనిదనికొందరువాదిస్తున్నారు. కాని పార్లమెంటులో చేసిన శాసనం న్యాయమా? కాదా? అని ఆలోచించవలసినది సుప్రీంకోర్టు

"అన్నింటికన్నా ఉన్నతమైనది రాజ్యాంగం రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు వుందికాని దీనికి మూడింట రెండు వంతులు మెజారిటీ వుండాలి. మన ప్రధానికి ఆ మెజారిటీ లేదు.

మన్నుపరిహారానికి సంబంధించి సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. బ్యాంకులను జాతీయం చేసే సందర్భంలో వాటిపరిపతి భవనాలు, వాటాల విలువ తెలుసుకోవాలని, ఇంతమొత్తం చెల్లించడానికి ప్రభుత్వానికి డబ్బు ఎక్కడిది ?

ఇవాళచేసిన ఆర్డినెన్సు కోర్టు సూచనలకు అనుగుణమని నేను అనుకోను. ఇదికూడా సవాలుచేయబడి కోర్టులో కొట్టివేయబడుతుందని అనుకుంటున్నాను.

జనసంఘ్ బ్యాంకుల జాతీయకరణను విమర్శిస్తోంది అంటె ప్రయివేటు బ్యాంకుల ప్రస్తుత నిర్వహణస్థితితో సంతృప్తి పడుతోందనికాదు రైతులు, చిన్న వ్యాపారస్థులందరికీ బ్యాంకుల పెట్టుబడి ఉపయోగించాలి. దీనిని సాధించేందుకు రిజర్వు బ్యాంకుకు చాలా అధికారాలున్నాయి. జాతీయం అవసరం లేదు.

సామాజిక సంస్కరణలు కూడా తీవ్రగతిని సాధించాలి. అంటరానితనం ఇంకా దేశంలో నెలకొన్నది. హరిజనులపై అత్యాచారాలు జరుగుతూనే వున్నాయి. ఇది చాలా విచారకరం. గాంధి మద్య నిషేధాన్ని వాంఛిస్తే ఆంధ్రప్రభుత్వం దానిని రద్దు చేసింది.

ఊరేగింపు

ఆంతకుముందు శ్రీ వాజపాయిని రైలు మిల్కర్ సంఘం హోలుమంచి టాపులేని కారులో మనంగా ఊరేగించి గాంధిజీ మున్సిపల్ ఆవరణలోకి తీసుకుని వచ్చారు.

పూలహారాలు సమర్పించారు. వేదికపై శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, రాష్ట్ర జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ జి. మధుసూదనరెడ్డి శ్రీ గోపాలరావుఠాకూర్ ప్రభృతులు కూడా వున్నారు. శ్రీ ఈను వెంకటేశ్వరరావు పరిచయం చేశారు.

సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికితే ఇంకే ఇతర పౌడర్‌తో 2 సార్లు వుతికిన దానికంటె ఎక్కువ తెల్లదనం బట్టకు కలుగుతుంది



సూపర్ సర్ఫ్‌లో ఒక్కసారి వుతికిన వస్త్రం దానికి పోటీయైన ఇతర ఉత్పత్తులలో రెండు సార్లు వుతికిన వస్త్రం కంటె ప్రాముఖ్యంగా అత్యంత తెల్లదనాన్ని కలి

తెలంగాణా అల్లర్లు, నక్సలైట్ల చర్యలవలన 195 మంది మృతి

శాసనమండలిలో మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: 1969 జనవరి 1వ తేదీనుండి 1970 జనవరి 15వ తేదీవరకు, తెలంగాణా ఆందోళన, నక్సలైట్ల కార్యకలాపాల ఫలితంగా ఇద్దరు కానిస్టేబుళ్ళతోసహా 195 మంది మరణించినట్లు శాసనమండలిలో మొన్న రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కె. కోటేశ్వరరావు వేసిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి ఈ విషయం తెలిపారు.

ఆ సభ్యుడే వేసిన మరొక ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ శ్రీకాకుళం, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలకు అధిక సంఖ్యలో ఎ.పి.ఎస్.పి., సి.ఆర్.పి. దళాలను పంపినట్లునూ, ఆ జిల్లాలలో ఎరివేత కార్యక్రమం జరుగుతున్నదనీ తెలిపారు. గెరిల్లాచర్యలను అరికట్టటానికి శ్రీకాకుళంజిల్లాలో ఒకరు, నరంగల్

అనంతపురం జిల్లాలో నక్సలైట్ దాడులు

శాసనసభలో వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: అనంతపురం జిల్లాలో నల్లచెరువు గ్రామంలో 17-1-70 న తేదీన జరిపిన నక్సలైట్ దాడి విషయమై శ్రీ కె. రామచంద్రారెడ్డి తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా పి. రాధాకృష్ణ ఇచ్చిన వివరణ ప్రకారం నక్సలైట్లు గ్రామంలో కింద దబ్బు వసూలు చేసుకున్నారని, శ్రీ రాధాకృష్ణ తమ్ముడి పర్యాయాలు భూమి పన్ను వసూలు చేసినందుకే వీరు ఆయనతో సంబంధాలు పెట్టుకున్నారని వైసూరు అడవులలో దాక్కున్నారని తెలిసిందని, దర్యాప్తు జరుగుతున్నదని మంత్రి తెలియజేశారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ నక్సలైట్ ఉద్యమం శ్రీకాకుళం, తెలంగాణా జిల్లాలకే కాక, రాయలసీమకి కూడా ప్రాకినట్లు కనిపిస్తోందని, నక్సలైట్లు పాంఫ్లెట్లు కూడా పంచుతున్నారని తెలియజేశారు.

అఖిల భారత జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజపాయి శనివారం సాయంకాలం విజయవాడలో ఊరేగిస్తున్న దృశ్యం.

వాజ్‌పాయ్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ ఎస్. ఎస్. రాజు తెలుగులోకి అనువాదం చేశారు.

మంగళగిరి సభలో

మనకు 1000 కోట్ల వ్యయముతో సమకూర్చుకున్న సైన్యం వున్నా మనశత్రు దేశమైన చైనా ఆటం బాంబులు తయారుచేసి మనమీద దండయాత్ర చేస్తే పరిస్థితులు, సైన్యంతో పోరాడగలమా? కాబట్టి మనము గూడ ఆటం బాంబు తయారు చేసుకొని దేశరక్షణకు సిద్ధముగా వుండటం అవసరమని మంగళగిరిలో 15 న తేదీన జరిగిన బహిరంగ సభలో అఖిల భారత భారతీయ జనసంఘం అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు శ్రీ అటల్ బిహారీ వాజపాయి అన్నారు.

మంగళగిరి మండలజనసంఘ అధ్యక్షులు శ్రీ పరుచూరి రాధాకృష్ణమూర్తి నాయకులకు స్వాగతం మిచ్చి సూటిగా వర్తమానాలు మర్చిపోవడం వివిధ సందర్భాలవారు శ్రీ వాజపాయి పూలమాలలు వేసి అభిమాన స్వాగతం పలికారు. మహాకులాంధ్రప్రదేశ్ జనసంఘం అధ్యక్షులు శ్రీ జి. మధుసూదనరెడ్డి అధ్యక్షత వహించారు.

[illegible] మండలి సభ్యులు శ్రీజి పూడి [illegible] నారాయణ సభికులకు శ్రీ వాజపాయి పరిచయం చేశారు. శ్రీ వాజపాయి [illegible] కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలు [illegible] పరిపాలనలో ప్రజలకు, దేశానికి వారి [illegible] ప్రజల ఆర్థిక సాధికారత [illegible] అభివృద్ధి [illegible] దేశరక్షణ [illegible] పూనుకోవలసి [illegible] మా సంఘంలో [illegible] అభివృద్ధికి తోడ్పడవలసి [illegible] అన్నారు.

[illegible] మూర్తి అభినందన [illegible] వివరించారు. వాజపాయి తెనాలివెళ్లారు.

కొత్త ఆర్డినెన్స్ కూడా తొలిదరపాటుంచట్యే

దీని కూడా సమగ్రంగా పరిశీలించ [illegible] లసివున్నదని బ్యాంకింగ్ వర్గాల వ్యాఖ్య

బొంబాయి, ఫిబ్రవరి 15: సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం 14 పెద్దబ్యాంకులను తిరిగి జాతీయం చేస్తూ నిన్న కొత్త ఆర్డినెన్స్‌ను జారీ చేయడం పై ఇక్కడి బ్యాంకింగు వర్గాల వారు ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

కొత్త ఆర్డినెన్స్‌లో పేర్కొనబడిన నష్టపరిహార పథకం డైరక్టర్ల బోర్డు ఏర్పాటులో కొత్త పద్ధతి మొదలైన అంశాలను సమగ్రంగా పరిశీలించవలసి వున్నదని బ్యాంకింగు వర్గాలవారు భావిస్తున్నారు.

పార్లమెంటుసమావేశాలు ముగిసేలోగా ప్రభుత్వం చేసి వుంటే భాగుండేదని సమగ్రమైన శాసనాన్ని ఉభయ సభల సంయుక్త పరిశీలక సంఘానికి నివేదించి వుంటే బాగుండేదని ఈ వర్గాలవారు భావించారు.

సుప్రీం కోర్టు తీర్పు తెలిసిన తర్వాత బ్యాంకు ఉద్యోగులు రెండు గంటలపాటు చేస్తున్న సమ్మె చేయడం మినహా బ్యాంకుల కార్యకలాపాలు ఎట్టి విఘాతం కలుగలేదని పత్రికలు పేర్కొన్నాయి. ఇదిలా వుండగా ఈ సంఘంలో [illegible] ప్రభుత్వం [illegible] తోడ్పడవలసి [illegible] పరిస్థితి కనిపించగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

బ్యాంకుల జాతీయం విషయంలో ప్రభుత్వం తొందరపాటుగా వ్యవహరిస్తున్నదని శ్రీ బాబుభాయ్ చినాయ్ విమర్శించారు.

నిన్న జారీ చేయబడిన కొత్త ఆర్డినెన్స్‌ను కూడా న్యాయశాస్త్ర పరిధిలో కచ్చితంగా పరిశీలించవలసి వున్నదని, తొందరపడి కొత్త ఆర్డినెన్స్‌ను జారీ చేయడానికి బదులు జాతీయకరణ బిల్లుపై పార్లమెంటులో సమగ్రమైన చర్చ జరగడానికి అవకాశమిచ్చి వుండవలసిందని ఆంధ్రభారత బ్యాంకు డిపాజిటర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. పటోడియా (స్వతంత్ర పార్టీ) ఒక ప్రకటనలో చెప్పారు.

బ్యాంకు ఉద్యోగుల ఆందోళన కొనసాగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: దేశంలోని విదేశీ బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులను జాతీయం చేయాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగులు ఆందోళన కొనసాగించగలరని అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాత్‌కర్ నిన్న ఇక్కడొక ప్రకటనలో తెలియజేశారు.

ఫిబ్రవరి 19 వ తేదీన బ్యాంకు ఉద్యోగులు కోర్కెల దినం జరిపి ప్రదర్శనలు ఊరేగింపులు జరపాలని ఒక ప్రకటనలో కోరారు.

దేశంలో మొత్తం బ్యాంకింగు పరిశ్రమను జాతీయం చేసేటట్టు వామపక్ష ప్రజాస్వామ్య శక్తులు ప్రభుత్వంపై గట్టి పత్తిడి తీసుకు రావాలని శ్రీ ప్రభాత్‌కర్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో కేంద్ర పరిశ్రమలు

స్థానికులకు ఉద్యోగాల సమస్యపై ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: రైలు ప్రయాణాల సమయంలో పార్లమెంటు సభ్యులకు లభించే సౌకర్యాలన్నీ త్వరలో శాసన సభ్యులకు కూడా వర్తింప జేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసన మండలిలో విన్నవించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వై. వి. కృష్ణారావు వేసిన ఒక ఉప ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి ఈ వివరాన్ని తెలియజేశారు.

శాసన సభ్యులకు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ప్రతిపాదన లేదనీ ప్రభుత్వం పరిశీలించిందని, అది ఆచరణ సాధ్యమైనదికాదని భావించిందని శ్రీ కె. పుత్తారెడ్డి అడిగిన ప్రధాన ప్రశ్నకు జవాబుగా ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో వున్న కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలలోని ఉద్యోగాలలో రాష్ట్ర ప్రజల కోసం కోటా ఏర్పరచేదని శ్రీ కె. కోటేశ్వరరావు ప్రశ్నకు జవాబుగా ముఖ్యమంత్రి చెప్పారు.

సామాన్యంగా రు. 500 లోపు జీతం వచ్చిన ఉద్యోగాలలో రాష్ట్ర వాసులే నియమించే పద్ధతి చాలవరకు అమలుపరచబడుతున్నదని ముఖ్యమంత్రి అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా వివరించారు.

మొరార్జీ హైదరాబాద్ రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: అఖిలభారత కాంగ్రెస్ సంస్థ నాయకులు శ్రీ మొరార్జీదేశాయ్ నేటి మధ్యాహ్నం 3-30 గంటలకు ఇక్కడికి విమానంలో వచ్చారు. వారికి విమానాశ్రయంలో ఘనమైన స్వాగతం లభించింది. అనేక మంది పూలదండలు సమర్పించి, మొరార్జీజీకై, సంస్థాకాంగ్రెస్ వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. వారితో చెంగల్రాయనాయుడు ఎం. పి. కూడా వచ్చారు.

శ్రీయుతులు రాజారామేశ్వరరావు (తెలంగాణా కాంగ్రెస్ కన్వీనరు) దాకరు నాయకు (మాజీమంత్రులు) శ్రీయుతులు రోశిరెడ్డి (ఎం. పి.) డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (ఎం. ఎల్. ఏ.) శాసన సభాపక్షం నాయకులు, శాసన మండలి నాయకులు శ్రీచిదంబరరెడ్డి ప్రధాన సచివులు శ్రీ పి. రాఘవరెడ్డి, శాసన సభ ఉప నాయకుడు శ్రీ ప్రగడ కోటయ్య మండలి ఉపనాయకులు శ్రీ గోగినేని సత్యనారాయణ, శాసనమండలి ఉపనాయకులు శ్రీమతి వాణి రమణారావు, శాసనసభ్యులు కోన ప్రభాకరరావు శ్రీమతి డి. ఇందిర వి. వెంకురెడ్డి, కె. రామచంద్రారెడ్డి శాసనసభ చీఫ్‌విప్ శ్రీమతి టి. అనసూయాదేవి, యువజన కాంగ్రెస్ సంస్థ కన్వీనరు శ్రీ నదెండ్ల భాస్కరరావు, కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ కార్యదర్శి బాగారెడ్డి, బాలారెడ్డి, సోషలిస్టు కార్యదర్శి శ్రీ సి. పి. దూరి, రాష్ట్ర మధ్యనిషేధకమిటీ కార్యదర్శి శ్రీ జి. ఎం. రావు, శ్రీమతి అమ్మన్న రాజా, శ్రీ కె. సీతయ్యగుప్తా, శ్రీ రామిభోపాల రెడ్డి, మొదలగు కాంగ్రెస్ ప్రముఖ కార్యకర్తలు, సర్వోదయ కార్యకర్తలు సాదరంగా శ్రీ మొరార్జీ కి లఖండ స్వాగతం ఇచ్చారు.

—:o:—

హైదరాబాద్, ఫిబ్రవరి 15: జూనియర్ కాలేజీలలో ఉర్దూ మీడియం విద్యార్థులకు సౌకర్యాలు కల్గించాలని శ్రీమతి ఈశ్వరీ బాయ్ తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా ఒక్క ఉర్దూయే కాదు, తగిన విద్యార్థుల సంఖ్య ఉంటే, కన్నడం, మరాఠీ భాషలలో విద్యా బోధన ఏర్పాటు చేయటానికి కూడా ప్రభుత్వానికి అభ్యంతరం లేదని హైదరాబాద్ నగరంలో ఉర్దూ మీడియం సంఖ్యాబలానికి మించి 13 సెక్షనులు ఏర్పాటు చేయబడ్డాయనీ విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రకటించారు.

తెలంగాణాలో బి.ఇడి. శిక్షణకు వాకర్యాల విస్తరణ ఏర్పాట్లు

శాసనసభలో విద్యామంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: గ్రామీణ యువకుల శిక్షణకోసం 1967-68 [illegible] 1968-69 లో గాని ప్రభుత్వం [illegible] కార్యాలు కల్పించలేక పోయిందని [illegible] శ్రీ పి.వి. నరసింహారావు నిన్న శాసన సభలో చెప్పారు.

[illegible] డి. నరసింహం ప్రశ్నకు మంత్రి [illegible] మాన్తూ తెలంగాణా ప్రాంతంలో [illegible] మూడో బి ఇడి. కోర్సులు, తగ్గింపు కోర్సులలో మొత్తం 500 మందిని చేర్చుకోవడానికి 1969-70 విద్యా సంవత్సరంలో రెండు కొత్త ప్రభుత్వ శిక్షణ కళాశాలలు నెలకొల్పేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు. హైదరాబాద్, వరంగల్‌లలోని ప్రభుత్వ శిక్షణ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను 100 నుంచి 150 కి పెంచడానికి అనుమతి మంజూరు చేయడం జరిగిందని, అయితే ఉస్మానియా విశ్వ విద్యాలయం అంగీకరించవలసి వున్నదని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రాంతంలో ప్రస్తుత సౌకర్యాలు సరిపోతాయని భావించినందున అదనపు సౌకర్యాల కల్పనకు తలపెట్టలేదన్నారు.

మరొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ నల్గొండ జిల్లాలో 141 ఉన్నత పాఠశాలలు కలవని, తనిఖీ అధికారులు 1968-69 లో 104 పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రస్తుత పాఠశాల భవనాలలో తగినంతగా మంచి సౌకర్యాలు లేవని, లెక్కల సైన్సు ఉపాధ్యాయులు, లోధన పరికరాలు తగినంతగా లేవని కనుగొనడం జరిగిందని అన్నారు.

1969-70 లో కేటాయించిన ప్రత్యేక తెలంగాణ అభివృద్ధి నిధుల నుంచి, పూర్తి కాని పాఠశాల భవనాల నిర్మాణం పూర్తి చేయడానికి జిల్లాపరిషత్ తగినవర్యలు తీసుకొంటోందని ఆయన చెప్పారు. సైన్సు, లెక్కల ఉపాధ్యాయుల సదుపాయానికు ఖాళీలను భర్తీ చేయడానికికూడా పరిషత్ కృషి చేస్తోందన్నారు. అన్ని పాఠశాలలకు పరికరాలన్నవి 1968-69లో 165600 రూపాయలు వినియోగించడం జరిగిందన్నారు.

తైచుంగ్ నేటివ్

శ్రీ డి. నరసింహం ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ కాకానివెంకటరత్నం సమాధానమిస్తూ 1968లో69లో ఖరీఫ్, రాబిపంటల కాలంలో 4040 ఎకరాలలో తైచుంగ్ నేటివ్ ధాన్యం పండించడం జరిగిందని చెప్పారు. ఈ రకం ధాన్యం దామాషా దిగుబడి ఎకరాకు 24 బస్తాలని ఆయన చెప్పారు. 1967-68లో కన్నా 1968-69లో ఈరకం ధాన్యం పంటవిస్తీర్ణం తక్కువని ఆయన తెలిపారు.

ఈరకం ధాన్యం నాణ్యత చాలాతక్కువ అని, అందు పాతతైతులు పెక్కుప్రాంతాలలో దీనిని పండించడం మానివేశారని ఆయన అన్నారు. తర్వాత జి. ఆర్. 8 రకం ప్రవేశ పెట్టబడిందని అది ఎక్కువ దిగుబడి నివ్వటంవల్ల నాణ్యత కూడా బాగుండడంవల్ల రైతులను ఎక్కువగా ఆకర్షించిందన్నారు. ఆవిధంగా 1968-69లో తైచుంగ్‌నేటివ్ రకం తగ్గి జి. ఆర్. 8 రకం రాష్ట్రంలో 294822 ఎకరాలలో పండించబడిందన్నారు.

అకౌంట్స్ శిక్షణ పాఠశాలలు

హైదరాబాద్, గుంటూరులలో రెండు అకౌంట్స్ శిక్షణ పాఠశాలలు కలవని ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి శ్రీ మహమ్మదుకు తెలియజేశారు. ఈ పాఠశాలలు ట్రజరీలు, అకౌంట్సుశాఖకు అనుబంధించి చేయబడినవన్నారు. లోయర్ డివిజన్, అప్పర్ డివిజన్ అకౌంట్సు, లోయర్ డివిజన్, అప్పర్ డివిజన్ ఆడిట్‌గా పబ్లిక్ కమిషన్ కేతగాని, జిల్లాకలెక్టర్‌చేగాని నియమించబడినవారికి ఈ పాఠశాలలో నాలుగు మాసాల పాటు అకౌంట్సుపనిలో శిక్షణ యివ్వడం జరుగుతుందన్నారు.

కొత్తగూడెం ధర్మల్ పథకం

కొత్తగూడెం ధర్మల్ పథకంపై మొదటి దశపై మొత్తం ఖర్చు 2557 లక్షల రూపాయలని, రెండవ దశపై ఖర్చు 1107 లక్షలు, మూడవ దశపై ఖర్చు 71 లక్షల రూపాయలని విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు శ్రీ నిరంజనరావుకు తెలియజేశారు. మొదటి దశనుంచి 3737-23 లక్షల యూనిట్లు, రెండవ దశనుంచి 9550-90 లక్షల యూనిట్లు విద్యుచ్ఛక్తి లభ్యంకాగలదని ఆయన తెలిపారు. 1969 జూన్ 30 వరకు రాష్ట్రంలో 127110 పంప్‌సెట్లకు విద్యుచ్ఛక్తి సప్లయి జరిగిందని, వాటిలో 43698 తెలంగాణాప్రాంతంలోనివని మంత్రి వివరించారు.

కృష్ణాజలాలలో గురుమూర్తి అస్థికల నిమజ్జనం

విజయవాడలో ప్రముఖుల శ్రద్ధాంజలి

విజయవాడ, ఫిబ్రవరి 15: స్వర్గీయ బి. పి. గురుమూర్తి (కొత్త కాంగ్రెస్ పి. సి. సి. అధ్యక్షులు) అస్థికలను వారి పెద్దకుమారుడు శ్రీ ఒంప్రకాశ్ నేటి మధ్యాహ్నం పవిత్ర కృష్ణా జలాలలో నిమజ్జనం కావించారు.

గురుమూర్తి అస్థికలు వున్న పాత్రను శ్రీ ఒంప్రకాశ్ ఆయన సోదరుడు శ్రీ శశిధర్‌లు నిన్న సాయంకాలం హైదరాబాద్‌నుంచి ఇక్కడకు తీసుకొనివచ్చారు.

అస్థికలను నేటి ఉదయం కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఊరేగింపుగా రామ్‌ధుని ఆలయానికి దుర్గాఘాట్‌కు తీసుకుని వెళ్లారు. కాంగ్రెస్ కార్యాలయం వద్ద శ్రీయుతులు మండలి వెంకటకృష్ణారావు (పి.సి.సి.కార్యదర్శి) పి. కోటేశ్వరరావు (బిల్లా పరిషత్‌చైర్మన్) గద్దె పూర్ణచంద్రరావు (మునిసిపల్‌చైర్మన్) రఘురాఘవనాయుడు కోట సుబ్రహ్మణ్యం (సిటీ కాంగ్రెస్‌కార్యదర్శులు) సజ్జా కోటి సూర్యప్రకాశరావు (బంగారువర్తకుల సంఘం) నూకల రామారావు (భగత్‌సింగ్ సేవాదళం) వచ్చిపులుసు వెంకట సుబ్బారావు కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, సుంకర కనకారావు ప్రభృతి ప్రముఖులు శ్రీ గురుమూర్తి అస్థికలపాత్రకు శ్రద్ధాంజలి ఘటించారు.

దుర్గాఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సభ యానాలో శాస్త్రోక్తంగా పూజలు జరిగిన పిదప సంతాపసభ జరిగింది.

శ్రీ మండలి వెంకట కృష్ణారావు హాజరై తూ శ్రీ గురుమూర్తి సేవలు రాష్ట్రానికి కాంగ్రెస్ సంస్థ పటిష్టానికు పాటు పడ్డారని అన్నారు. ఆరోగ్యం కంటే బాధ్యత గొప్పదని, వారి ఆశయాలను సాధించడానికి కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

కేంద్ర జలవిద్యుత్ శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు మాట్లాడుతూ త్యాగమూర్తి గురుమూర్తి, ఆయన మృతి రాష్ట్రానికి తీరనిలోటు అని జోహార్లర్పించారు.

విశాలాంధ్రకోసం పాటుపడిన మహనీయుడు శ్రీగురుమూర్తి అని శ్రీవి. కోటేశ్వరరావు శ్రద్ధాంజలి పటించారు. డాక్టర్ పూర్ణచంద్రరావు సిరిపురపు కోటేశ్వరరావు మల్లెల శ్రీరామమూర్తి, వచ్చిపులుసు వెంకట సుబ్బారావు ప్రభృతులు కూడా జోహార్లర్పించారు.

ఆ తర్వాత అస్థికలను లాంచీలో నది మధ్యకు తీసుకొని వెళ్లి వేదమంత్రాల పఠనం మధ్య పవిత్ర జలాలలో నిమజ్జనం కావించారు.

అస్థికల పాత్ర నిష్క్రాంతి ఇక్కడకు వచ్చినప్పుడు సిటీ కాంగ్రెస్ కమిటీవారు దానిని అందుకొని ఊరేగింపుగా కాంగ్రెస్ కార్యాలయానికి తీసుకొని వెళ్లారు.

శ్రీయుతులు గద్దె పూర్ణచంద్రరావు, మండలి వెంకట కృష్ణారావు, బయన వీరరాఘవరావు, వై. వి. రామచారావు, కోట సుబ్రహ్మణ్యం, సిరిపురపు కోటేశ్వరరావు, గుండు వెంకట సూర్యారావు, కె. హనుమయ్య, మహ్మద్ యాసిన్ వచ్చిపులుసు వెంకట సుబ్బారావు, గుడివాడ పేర్రాజు, ఎన్. శివరామకృష్ణయ్య నూకల రామారావు ప్రభృతులు పది మందు కాంగ్రెస్ కమిటీల కార్యనిర్వాహకులు అఖిల ప్రజానీకం ఉరేగింపులో పాల్గొని [illegible] ఘటించారు.

8 పెద్ద రేవుల అభివృద్ధికి బృహత్పథకం

4 వ ప్రణాళిక కాలంలో అమలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: దేశంలో ఎనిమిది పెద్ద రేవులను విస్తృతపరచి, అభివృద్ధి చేసే బృహత్తర కార్యక్రమం చేపట్టబడింది.

పశ్చిమదేశం రేవులైన టుటికోరిన్, మంగళూరులను పెద్దరేవులుగా అభివృద్ధి చేస్తారు. పెద్ద రేవులలో ప్రస్తుతం 5.5 కోట్ల టన్నుల సరుకు రవాణా వాణిజ్యం జరుగుతున్నది. ఇది 1973-74 సంవత్సరం నాటికి 10 కోట్ల టన్నులకు పెరగగలదని అంచనా వున్నారు. పెరుగుతున్న రవాణా అవసరాలు తీర్చడమేగాక, రేవుల విస్తరణ, ఆధునికీకరణ కార్యక్రమాలు కూడా అమలు చేయబడతాయి.

రేవుల అభివృద్ధి పథకాల అమలుకు సాధ్యమైన ప్రణాళిక కాలంలో మొత్తం రు. 296 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు.

విశాఖపట్నంలో లక్ష, లేదా 150 మెట్రిక్ టన్నుల భారీ నౌకలు కూడా నిలచి సరకు లోడుకు నడానికి వీలైనంత పెద్దదిగా అవుటర్ హార్బర్‌ను నిర్మిస్తున్నారు. సాలీనా ఇక్కడ నుంచి 100 నుంచి 120 లక్షల టన్నుల కాకిరాయిని ఎగుమతి చేయవలసి వున్నది. విశాఖ అవుటర్ హార్బర్ నిర్మాణం ప్రథమదశ 1974 జూన్ ప్రాంతంలో పూర్తి అవుతుంది. అప్పుడు లక్షకు 2 లక్షల టన్నుల భారీ నౌకలు రాగలవు.

మద్రాసులో కూడా అవుటర్ హార్బర్ నిర్మించదలచారు. మద్రాసులోని చమురు శుద్ధి కర్మాగారానికి ముడి నూనె దిగుమతి చేసుకోనడానికిగాను 70 వేల టన్నుల పెద్ద నౌకలు రేవులోకి రావడానికి వీలుగా ఈ అవుటర్ హార్బర్ నిర్మించబడుతుంది. రెండవ దశ నిర్మాణం పూర్తి అయిన తర్వాత లక్ష టన్నుల నౌకలు రేవులోకి రాగలవు.

మార్మాగోవా రేవును కూడా అధునికరించే కార్యక్రమం చేపట్టబడింది. ఇక్కడ నుంచి కూడా కాకిరాయి పెద్ద ఎత్తున ఎగుమతి అవుతున్నది. 60 నుంచి లక్షటన్నుల వాడలు రేవులోకి రావడానికి వీలుగా చేపట్టిన విస్తరణ కార్యక్రమం 1972 లో పూర్తి అవుతుంది.

బొంబాయిలో మంగళా ఉపరేవునుమూడు బెర్త్‌లతో నిర్మించ తలపెట్టారు.

కొచ్చిన్ రేవులో రవాణా శక్తిని 57.20 లక్షల టన్నులనుంచి 102 లక్షల టన్నులకు 1973-74 సంవత్సరాలలో పెంచాలని తలపెట్టారు. కొచ్చిన్‌లోని చమురు శుద్ధికర్మాగారాలకు ముడి చమురు దిగుమతి చేసుకోడానికి 65 నుంచి 85 వేల టన్నుల టాంకర్ నౌకలు రేవులోకి రావడానికి వీలుగా రేవును అభివృద్ధి చేస్తారు.

కాండ్లరేవులో ఆరవ బెర్త్‌ను నిర్మించడం, ఇతర ఆధునిక ఏర్పాట్లు చేయడం ద్వారా ఈ రేవును అభివృద్ధి పరుస్తారు.

టుటికోరిన్, మంగళూరు రేవులను పెద్ద రేవులుగా అభివృద్ధి చేసే పథకం ప్రథమదశ 1972-73 నాటికి పూర్తి అవుతుంది.

రేవు పని వారల జీతనాతాలకు సంబంధించిన పేజిబోర్డు చేసిన సిఫారసులను ఆమోదించినందువల్ల కొన్ని పెద్ద రేవులలో సరకుల రవాణా ఛార్జీలు పెరగవచ్చునని భావిస్తున్నారు.

బొంబాయి పోర్టు ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎమ్. నడకర్ణి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై విషయం చెప్పారు.

దేశంలో రేవు పనివారి జీతనాతాలు పెంచడంవల్ల అదనంగా పది కోట్ల రూపాయల జీతాల క్రింద ఖర్చు చేయవలసి వుంటుందని, బొంబాయి రేవులో పనివారలకు జీతం బిల్లు మరి రెండు కోట్లు పెరుగగలదన్నారు.



మరణము

మా ప్రియమైన తండ్రి

శ్రీ ఏ. ఆర్. పిచ్చయ్య

భూస్వామి, పుల్లంపేట.

జననము: తేది 6-6-1921

మరణము: తేది 4-2-1970

పిన పెద్దకర్మ పుల్లంపేట యందలి వారి స్వగృహమున 18-2-70 తేదీన జరుగును.

పుత్రులు:

1. ఏ. రామేంద్రప్రసాద్ M. A.
2. ఏ. హరీంద్రప్రసాద్ III M.B.B.S.
3. ఏ. శ్రీకృష్ణప్రసాద్ (చిన్నబాబు)



సిరిని సమకూర్చే ఎరువు పొటాష్

అత్యధిక పరిపంట దిగుబడికి, హెచ్చులాభాలకు

మ్యూరియేట్ పొటాష్ అనివార్యమైనది

వరి నాట్లకు ముందు

మ్యూరియేట్ పొటాష్ ఎకరానికి 40 కి. గ్రా + అమ్మోనియం ఫాస్ఫేటు లేదా డై అమ్మోనియం ఫాస్ఫేటు కలిపి వాడాలి

నాటిన 3-4 వారాల తర్వాతనూ, 6 వారాల తర్వాతనూ మొత్తం 35-40 కి. గ్రా. మ్యూరియేట్ పొటాష్ తో యూరియా కలిపి వాడిన పొడవైన కంకులు, బర్వుగైన గింజలు, అత్యధిక దిగుబడి వచ్చును.





దేశమంతటా జరిగిన పరిశోధనలలో పొటాష్ పంటలపై వాడుటవల్ల 15% పంట దిగుబడి పెరిగింది. మీరు నేడే పొటాష్ వాడుట మొదలు పెట్టండి.

వివరాలకు

ఇండియన్ పొటాష్ సప్లై ఏజన్సీ లిమిటెడ్

పోస్ట్ బాక్సు నెం 1588 సికింద్రాబాదు

మా నాన్న నాకిచ్చాడు ఈ ఏఇఐ పంపు, మోటారు... ఇప్పుడు అవి నీవి అబ్బాయిగా

AEI మీ నమ్మిన బంటు

పంపులు

యూనిట్ కన్‌స్ట్రక్షన్

ఫైర్‌సిటీ కప్లర్లు

మోటార్లు

3 హా. ప., 5 హా. ప., 7.5 హా. ప., మరియు 10 హా. ప. వ్యవసాయ అవసరాలకు తగినవి. ఇవి గాక మీ అవసరానికి తగిన రకరకాల మోటర్లున్నాయి.

ఎప్పుడూ వాడండి ఎఇఐ డిటిని 80 స్టార్టర్లు.

ది జి.ఇ.సి. ఆఫ్ ఇండియా లి

ఎఇఐ డివిజన్

కలకత్తా . పాట్నా . కాన్పూర్ . ఢిల్లీ . చండీగఢ్ . జైపూర్ . బొంబాయి అహమదాబాద్ . నాగపూర్ . మదరాసు

ఎర్నాకులమ్ . సికిందరాబాద్ . బెంగుళూర్ . జబ్బలపూర్ . గౌహతి



[illegible] జాడు డీలర్లు:- * మోటారు [illegible] ఎలక్ట్రికల్ స్టోర్సు, సూర్యబజార్, విశాఖపట్నం * [illegible] * నాళ్ల [illegible] రావు, ఎలక్ట్రికల్ డీలరు, రాజమండ్రి. * విజ్ఞ ఎంటర్‌ప్రైజెస్, పర్మానంద మార్కెట్, [illegible] * [illegible] & సన్స్, కన్స్యూమర్ సేల్స్, విజయవాడ. * సుందరరాజులు అండ్ కో, గాంధిగర్, నెల్లూరు. * జనతా ఇంజినీరింగ్ కంపెనీ, బ్రిందావన్, నెల్లూరు. * వీనస్ అండ్ కో, హైరోడు, చిత్తూరు. * యునైటెడ్ ఎలెక్ట్రికల్ కంపెనీ, ఆంధ్రరత్నరోడ్ [illegible] * శ్రీ [illegible] మోటారు అండ్ జనరల్ స్టోర్సు, గాంధీబజార్, అనంతపూరు. * జైశంకర్ ఎలెక్ట్రికల్స్, [illegible], తిరుపతి. * చంద్రాణి సీలింగ్ కంపెనీ, బి.పి. ఎస్ రోడ్, సరంగపాణి

బీహార్ రాజకీయాల్లో కొత్త పరిణామాలు

కొత్త కాంగ్రెస్. సి. పి. ఐ. లతో పొత్తుకు ప్రజా సోషలిస్టు పార్టీ విముఖత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : బీహార్‌లో సంయుక్త సోషలిస్టు పార్టీని మినహాయిస్తూ ఏర్పడే ఏ సోషలిస్టు కూటమి అయినా అట్టే కాలం నిలువ జాలదని ఎస్. ఎస్. పి. మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి, సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే, పి. ఎస్. పి., పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ. వి. కామత్ భావిస్తున్నారు.

ఈ ముగ్గురు నాయకులు నిన్న ఇక్కడ సమావేశాలు జరిపారు.

ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి., ఎల్. టి. పి., బి. కె. డి. లతో సోషలిస్టు కూటమి ఒకటి ఏర్పాటు కావాలనీ, కొత్త కాంగ్రెస్, తటిలరులు వెలుపల ఉండి మద్దతు ఇచ్చే పద్ధతిపై అది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని శ్రీయుతులు జోషి, కామత్ అభిప్రాయ పడుతున్నారు.

తమ రెండు పార్టీలకు స్థానం ఉండే సోషలిస్టు కూటమి భవిష్యత్తులో ఆ పార్టీల సమైక్యతకు తోడ్పడగలదని కూడా వారు భావించారు.

బీహార్‌లో కొత్తగా ఏర్పడిన సంయుక్త విధాయక దల్‌లో కొత్త కాంగ్రెస్, సి. పి. ఐ., పి. ఎస్. పి., అఖిలభారత జార్ఖండ్, బి. కె. డి., తోడ్‌దల్ ఉన్నట్లు తెలియ వచ్చింది.

సి. పి. ఐ., కొత్త కాంగ్రెసులతో పొత్తును పి. ఎస్. పి. అనుమతించలేదనీ, అది వెలుపల ఉండే కొత్త ఎస్. వి. డి. ని బలపరుస్తుందని శ్రీ కామత్ బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోకు తంతి ద్వారా తెలియ జేశారు.

శ్రీయుతులు కర్పూరి ఠాకూర్, రామానంద్ తివారీలకు శ్రీ కామత్ విడివిడిగా తెలిగ్రామ్‌లు పంపుతూ ప్రజాస్వామిక సోషలిస్టు సంఘటనను ఏర్పరచెక్కపి విషలపైనందుకు విచారం వ్యక్తం చేశారు. సి. పి. ఐ, కొత్త కాంగ్రెసు పార్టీలతో పి. ఎస్. పి. కుదుర్చుకున్నట్లుగా చెప్పబడుతున్న పొత్తు అనుమతి పొందినది కాదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ కామత్ బీహార్ గవర్నర్‌కు ఒక లేఖ వ్రాస్తూ శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ తాను ఏర్పాటు చేసే మిశ్రమ ప్రభుత్వంలో పి. ఎస్. పి. తెరుతుందని చెప్పి ఉంటే, గవర్నర్‌కు తప్పుదార్కిపట్టించినట్లు భావించవలసి వస్తుందని పేర్కొన్నారు.

బీహార్‌లో అలాంటి మిశ్రమ ప్రభుత్వాన్ని తమ పార్టీ వెలుపల ఉండే బలపరుస్తుందనీ, ఆ ప్రభుత్వంలో మాత్రం పాల్గొనదని శ్రీ కామత్ స్పష్టం చేశారు.

తివారీకి ఉపేంద్ర వాధ్‌వర్మ లేఖ

పాట్నా, ఫిబ్రవరి 15 : గత నెలలో సంయుక్త విధాయకదల్ ఏర్పడి, బోలెడు గ్రంథం నడిచినప్పటికీ, దానిని ఇంకా ఎందుకు తెగ వాడుతున్నదీ వివరించవలసిందనికోరుతూ బీహార్ ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ ఉపేంద్రనాథ్ వర్మ, ఎస్. ఎస్. పి. శాసన సభా పార్టీ నాయకుడు శ్రీ రామానంద్ తివారీకి ఒకలేఖ వ్రాసినట్లు నిన్న ఇక్కడ విశ్వసనీయంగా తెలిసింది.

ఎస్. వి. డి. ఏర్పాటు కావడాన్ని ఎస్. ఎస్. పి. శాసన సభ పార్టీ జనవరి 30వ తేదీన ఆమోదించదనీ, దరిమిలా పార్టీ జాతీయ సంఘం కూడా అందుకు ఆమోదం తెల్పిందనీ శ్రీవర్మ పేర్కొన్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఇతర పక్షాన్నాలు పార్టీల సహకారం పరిశీలించాలని సూచించినప్పటికి ఎస్. ఎస్. పి. శాసన సభ పార్టీ, ఎస్. వి. డి. పట్ల తన వైఖరిని పునరుద్ఘాటిస్తూ మళ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించిందని కూడా ఆయన తెల్పారు.

అయినప్పటికీ శ్రీ తివారీ ఎస్. వి. డి. ఏర్పాటు అయిందని ప్రకటిస్తూ, పార్టీని అపహాస్యం పాలు చేస్తున్నారనీ, ఈ విషయంలో శ్రీ తివారీ సంజాయిషీ కోరుతున్నామని కూడా శ్రీ వర్మ పేర్కొన్నారు.

రామ్‌లఖన్ సింగ్ ఆరోపణ

ఎస్. వి. డి. నాయకులు శాసన సభను రద్దు చేయించే దృష్టితో, శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ నాయకత్వానగల ఆరు పార్టీల కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో అవరోధాలు కల్పించి, గందరగోళం సృష్టిస్తున్నారని బీహార్ ప్రదేశ్ కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌లఖన్‌సింగ్ యాదవ్ నిన్న రాత్రి ఇక్కడ అన్నారు.

శ్రీ రామ్‌కి తన పార్టీలోను, జార్ఖండ్ పార్టీలోనూ గల మద్దతు దారులపై ఎలాంటి సందేహానికి ఆస్కారంలేదు. అయినప్పటికీ ఎస్. వి. డి. నాయకులు ఆ మద్దతును నవాలువేసి, గందరగోళం సృష్టిస్తున్నారు. అని కూడా ఆయన అన్నారు.

జార్ ఇండ్ పార్టీ నాయకుడు శ్రీ జగన్ సింబరాయ్ తమ పార్టీ మద్దతు గవర్నరుకు లిఖిత పూర్వకంగా ఇదివరకే తెలియచేశారని కూడా శ్రీ యాదవ్ అన్నారు.

ఎస్.వి.డి. వాదం : శిశిర్‌కుమార్ ఖండన

తగినన్ 175మంది శాసన సభ్యులమద్దతు ఉన్నందున మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే పక్షాన్ని కలదని బీహార్ ఎస్. వి. డి. చేస్తున్న వాదం కేవలం నిరాధారమైనదనీ పార్లమెంటు సభ్యుడు, పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గ సభ్యుడు అయిన శ్రీ శిశిర్‌కుమార్ నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

ఎస్. ఎస్. పి. శాసన సభ పార్టీ నాయకుడు శ్రీ రామానంద్ తివారీ ఎస్. వి. డి. నాయకత్వానికి రాజీనామా చేసిన అనంతరం దానికి సక్రమంగా ఎన్నికైన నాయకుడు కూడా లేడని శ్రీ కుమార్ అన్నారు.

ఎస్. వి. డి. కు అధ్యక్షుడుగా నిన్న ఎన్నికైన శ్రీ ఉపేంద్రనాథ్ వర్మ శాసనసభ్యుడ కూడా కాదనీ, అందువల్ల ఆయన ఎస్. వి. డి. కి నాయకత్వం వహించే అర్హతలేదనీ ఆయన వివరించారు.

లిమాయే వ్యాఖ్య

బీహార్ శాసన సభ కొత్త కాంగ్రెసు నాయకుడు శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరని తాము భావించడం లేదని పార్లమెంటు సభ్యుడు, ఎస్. ఎస్. పి. నాయకుడు అయిన శ్రీ మధులిమాయే నిన్న ఇక్కడ విలేఖరులకు తెల్పారు.

గవర్నర్‌కు కర్పూరి ఠాకూర్ సూచన

అఖిలభారత సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ కర్పూరి ఠాకూర్ బీహార్ గవర్నర్‌ను నిన్న మధ్యాహ్నం కలుసుకుని కాంగ్రెసు మద్దతుదారుల జాబితాను స్వయంగా తనికీ చేయవలసిందని విజ్ఞప్తి చేశారు.

ఉభయ కాంగ్రెసు పార్టీలు సమర్పించిన జాబితాలో 14 పేర్లు ఉమ్మడిగా ఉన్నట్లు తమకు సమాచారం అందినదని ఆయన అరోపించినట్లు కూడా తెలిసింది.

ఎ. టి. సి. వైఖరి భోలాపశ్వా వివరణ

బీహార్‌లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శాసన సభ కొత్త కాంగ్రెసునాయకుడు శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్‌కి మద్దతు ఇచ్చే విషయమై తమ పార్టీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని లోక్ తాంత్రిక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ భోలా పశ్వాన్‌శాస్త్రి నిన్నరాత్రి ఇక్కడ చెప్పారు.

శ్రీ దరోగారాయ్‌ని బలపరచాలని పార్టీ స్థానికులు, మాజీ ముఖ్యమంత్రి అయిన వంద్ బిహోదానంద్‌జా వ్యక్తం చేసిన అభిప్రాయం, ఆయన వ్యక్తిగత అభిప్రాయమని కూడా శ్రీ శాస్త్రి తెల్పారు.

ఎస్. ఎస్. పి. జాతీయ కార్యవర్గ సమావేశం

హజారీబాగ్, ఫిబ్రవరి 15 : అఖిల భారత సంయుక్త సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం మార్చి మొదటి వారంలో సమావేశమై పార్టీ అధ్యక్షుడవడానికి శ్రీ కర్పూరి ఠాకూర్ సమర్పించిన రాజీనామా పరిశీలిస్తుంది. స్వేచ్ఛగా తన అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి శ్రీ ఠాకూర్ రాజీనామా చేసినట్లు, ఈ విషయాన్ని కార్యవర్గం పరిశీలించ గలదని కార్యదర్శి శ్రీ పిర్నాండెజ్ ప్రకటించారు. అయితే ఎస్. ఎస్. పి. చీలిక లేదన్నారు.



2గంటల్లో ఎకరావరి పైరుకోసి ధాన్యం సంచులకెత్తేయంత్రం

అల్లిపురంలో ప్రదర్శనకు నెల్లూరు జిల్లా కలెక్టరు

శ్రీ వీరాఘవన్ చే ప్రారంభోత్సవం

(స్వకీయ విలేకరి)

వెల్లూరు, ఫిబ్రవరి 15 : రెండుగంటం కాలవ్యవధిలోనే ఒక ఎకరా పొలములోని వరి పైరును కోసి, మర్దించేసి, ధాన్యమును సంచులలోనికి పట్టే అధునాతన యంత్రమును ఈ నెల 7వ తేదీన అల్లిపురం గ్రామంలో శ్రీఉమ్మారు పట్టాభిరామిరెడ్డి పొలములో ప్రదర్శించారు.

వ్యవసాయ పరిశ్రమల సంస్థ వెల్లూరు జిల్లా తయారు చేసిన ఈ యంత్ర ప్రదర్శనకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్ ప్రారంభోత్సవం జరిపారు. ఇందుకూరుపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ అనంత భక్తవత్సలం రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఎ. సుబ్బరాజు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు ఎ. కుటుంబరావు, ఎం. నరసింహారావు, ఎ. గోపాల కృష్ణమూర్తి, ఎం. మాల కొండయ్య తదితర అధికార అనధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు

పశ్చిమ జర్మనీలో మాసీవర్గ్‌సన్ సంస్థ వారు తయారు చేసిన ఈ యంత్రము 38 హార్స్‌పవర్‌ది. ఈ యంత్రమువలన రైతులకు తక్కువ కాలములో పని జరిగి సొమ్ము మిగుతే డబ్బు కూడా ఆదా అవుతుంది. ఈ యంత్రం త్వరలో రైతుల ఆదరమును పొందగలదన్న అభిప్రాయమును పలువురు వెల్లడించారు.

హత్యాభియోగంలో అసిస్టెంట్ ఇంజనీర్. అతనిభార్య నిర్బంధం

ప్రొద్దుటూరులో సంఘటన

కడప, ఫిబ్రవరి 15 : ఒక వ్యక్తి హత్యలోనికి సంబంధించి 12వతేదీన ప్రొద్దుటూరు పట్టణంలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన ఒక అసిస్టెంటు ఇంజనీరును, ఆయన భార్యను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

నిమిషానికి చెందిన రు. 1000 విలువ చేసే నగలు, రు. 30 వేలు విలువచేసే ప్రామిసరీ నోట్లు, ఇనుపపెట్టె తాళం చెవులు ఇంటినుంచి గల్లంతు అయ్యాయని పోలీసులు తెలిపారు.

ఈ హత్యా నేరం ప్రొద్దుటూరులో సంచలనం కలిగించింది.

పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

"బాణాపురంలో గ్రామస్థుల కస్టడీ"

శ్రీ జలగం వెంగళరావు వివరణ

ఆంధ్రపత్రిక విలేకరి

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : జనవరి 11వ తేదీనాడు బాణాపురం గ్రామస్థులను అక్రమంగా పోలీసు స్టేషన్‌లో వుంచడం విషయంపై శ్రీ మహమ్మద్ రజబ్ అలీ తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీజలగం వెంగళరావు స్థానిక పరిస్థితుల పర్యవసానంగా జరిగిన సంగతి అదీ అని పేర్కొన్నారు.

అక్కడ కాంగ్రెసు కమ్యూనిస్టు తగాదాలు వున్నాయనీ, పంచాయతీ బోర్డు మార్కిస్టు కమ్యూనిస్టుల స్వాధీనములో వున్నదనీ కాంగ్రెసువారు కమ్యూనిస్టులను కొట్టడంతో ఈ తగాదా, ప్రారంభమైనదని రెండు పార్టీలకు చెందినవారిని కస్టడీలోకి తీసుకోడం జరిగిందనీ, నిష్పాక్షికంగా వ్యవహరించవలసిందిగా పోలీసు సూపరింటెండెంటుకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని మంత్రి వివరం చేశారు.

సుప్రీంకోర్టు వ్యవస్థలో మార్పులకు సూచనలు

తీవ్ర పతిఘటన తప్పదని శ్రీ మిశ్రా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించడంలో రాజకీయాల ప్రమేయం వుండగలదని ఇటీవల వదంతులు వ్యాపించినవని, ఇలాంటివేవీ జరుగకుండా ప్రజలు అప్రమత్తంగా వుండాలని రాజ్యసభలోని కాంగ్రెసుపక్ష నాయకుడు శ్రీ ఎస్. ఎస. మిశ్రా హెచ్చరించారు.

ఈపాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని సీనియారిటీతో నిమిత్త లేకుండా ప్రభుత్వం తనకు అనుకూలమైన వ్యక్తిని నియమించవచ్చునన్న వదంతులు కూడా వచ్చినవని, అంతే కాక సుప్రీంకోర్టు వ్యవస్థలో మార్పులు తీసుకురావాలన్న సూచన బాధ్యత బహిరంగపరచినదని, ఇలాంటి నిరంకుశమైన చర్యకు ప్రభుత్వం పాల్పడితే తాము గట్టిగా ప్రతిఘటించగలమని శ్రీ మిశ్రా పేర్కొన్నారు.

సుప్రీంకోర్టన్న వ్యవస్థ లేకుండా ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ ప్రజలను రెచ్చగొడుతున్నారని శ్రీ మిశ్రా శ్రీ పి. వెంకటసుబ్బయ్యలు పార్లమెంటులో ప్రకటనలో ఆరోపించారు.

బ్యాంకుల జాతీయకరణ చట్టాన్ని కొట్టివేసినందుకు శ్రీ ఖాదిల్కర్ మొన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో విమర్శించారని అందుచేత ఖాదిల్కర్ కోర్టు ధిక్కరణ నేరం చేశారని వీరు ఆరోపించారు.

పార్లమెంటు చేసిన ఒక శాసనాన్ని సుప్రీం కోర్టు త్రోసిపుచ్చితే, అది రాజ్యాంగ లక్ష్యాలకు ద్రోహంచేసినట్లు కాదని వీరు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అజయ్ ముఖర్జీ సభపై రాళ్ళు :

కలకత్తా, ఫిబ్రవరి 14: 24 పరగణాల జిల్లాలోని బషిర్‌హాట్ సమీపంలో నేటి రాయంత్రం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా కొందరు రాళ్ళు విసరగా సంయుక్త కాంగ్రెస్ నాయకులకు స్వల్ప గాయాలు తగిలినట్లు యిచ్చటకు వర్తమానం అందింది. శ్రీ ముఖర్జీకి దెబ్బ తగలలేదు.

ఈ సంఘటన గురించి బంగ్లా కాంగ్రెసు కార్యాలయ వర్తమానం వివరిస్తూ శ్రీ ముఖర్జీ ప్రసంగిస్తుండగా సంయుక్త సమ్యూనిస్టు పార్టీ సభ్యులు పాల్గొంటబడి ఒక యువకుడు ఒక ప్రశ్న సంధించి దానికి సమాధానం చెప్పాలని పట్టుబట్టాడని, తమ ప్రసంగంలో ఆ ప్రశ్నకు సమాధానం చెబుతామని ముఖ్యమంత్రి అన్నప్పటికీ ఆ యువకుడు, అతడి సహచరులు సమ్మతించక రాళ్ళు రువ్వారనీ వివరించారు.

ఆధునిక తత్వం దేశంలోనే పుట్టాలి

జాతీయ వైద్య పరిశోధన సంస్థను ప్రారంభిస్తూ ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : "ఆధునిక తత్వమనేది బయట నుంచి దిగుమతి చేసుకుంటే వచ్చేదికాదు. అది యీ దేశంలో ఈ గడ్డమీదనే ఉద్భవించి, ప్రపంచాన్ని పాలించవలె అని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ అన్నారు.

మన గడ్డమీద పుట్టిన పరిజ్ఞానమే నిజమైన పరిశోధనను అసలైన ఆధునిక తత్వాన్ని పరిగణి సబడుతుంది

నాండర్ జాతీయ నిధి సంస్థవారు ఏర్పాటుచేసిన వైద్య పరిశోధన సంస్థను ప్రారంభిస్తూ ముక్కడ నిన్న ప్రధాన మంత్రి మాట్లాడుతూ వైద్యులు నేడు దేశంలో గ్రామీణ పట్టణ ప్రజలకు మందులను చాలా తక్కువ ధరకు అందించే ప్రభుత్వం నెలకొల్పవలసిన మందులను తయారు చేసే దిశగా ఉన్నది అని ప్రధాని అన్నారు.

ఆమె యింకా యిలా అన్నారు:—

"దేశీయ వైద్య పద్ధతులు శతాబ్దాలుగా ప్రజలకు సేవచేస్తూ వచ్చాయి. వీటికి ఎంతో భవిష్యత్తు ఉన్నది. ఆయుర్వేదం, టిబ్బియా వైద్య విధానాలను శాస్త్రీయ పరిశోధనలతో పటిష్టం చేయటం అవసరం;;

ప్రధాని ప్రసంగాన్ని ప్రధాని గొంతు బాగా ఉన్న కారణంగా ఆమె యొక్క కార్యదర్శి కుమారి దక్షిణగల్ చదివారు.

ఈ సంస్థలోని న్యూక్లియర్‌ను, ఆణుబలాన్ని గురించి ప్రస్తావించి అట్టిని నిర్మాణానికి పనుల వంటివి అన్నారు. ప్రొఫెసర్ ఎం. ఎస్. ఠాకర్ ప్రధాన మంత్రికి స్వాగతం చెప్పారు.

భట్టిప్రోలుమురుగు కాల్వ వంతెన

రేపల్లె సమితి తీర్మానం

రేపల్లె, ఫిబ్రవరి15 : రేపల్లె పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశము సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షుడు శ్రీ డి. వి. బుచ్చిరావు అధ్యక్షతన జరిగినది. ఇందు ప్రభుత్వము వారికి చెల్లింపవలసిన ఇరిగేషన్ రిక్లేమేషన్ బుణాల వాయిదాను చెల్లించుటను ఈ సంవత్సరమునకు వాయిదా వేయవలసినదిగా కోరుచు తీర్మానించారు. రాచూరు లోడ్డులో భట్టిప్రోలు డ్రైనేజిపైన వంతెనకు 37,000—00లు సమితి జనరల్ ఫండ్పు నుండి వెచ్చించుటకు తీర్మానించారు.

కాకినాడ హోటల్ దగ్గర గలభా

పోలీసుల చెదరగొట్టి విద్యార్థుల తరిమివేత

కాకినాడ, ఫిబ్రవరి15 : నిన్న మధ్యాహ్నం ఇక్కడ ఒక మిలిటరీ భోజన హోటలు దగ్గర హోటలు యజమాని కొడుకుకు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మధ్య గలభా జరిగిన దరిమిలా పోలీసులు వచ్చి విద్యార్థులను చెదరగొట్టారు.

హోటలు యజమాని కొడుకు అమిత మైన రేట్లను వసూలు చేస్తూ, ఆ రేటు చెల్లించ నిరాకరించిన ఒకవిద్యార్థినికొట్టాడని విద్యార్థులురెచ్చిపోయిఫర్నిచర్‌ను తగలబెట్టారు.

తెలుగుతల్లికీర్తి! మహాభారతంపుట్టింటి-రాజమహేంద్రవరంలోభాగవతం వెలసింది. ఏకశిలానగరంలో, ఈరెంటిలోన ఏది కావాలో అధ్యక్షులు సంతృప్తి నిండుసున్నా! ఆంధ్ర జాతీయ సమైక్యతకు సహకారంగా, చిత్రం చిన్న చిత్రం ప్రయోజనాన్ని కలిగిస్తుంది

ఆర్.కె.ఎస్.మీడియా వారి

తెల్లా? పెళ్లామా

కథ-చిత్రనిర్మాణం-దర్శకత్వం: N.T.రామారావు. సంగీతం: త్రివిక్రమరావు

నేడే చూడండి!

మునిని పాలిటి లో చెరినతరవాత మా అన్నయ్యకి అబద్ధాలాడ్డం అలవాటైంది

సంబరాలరాంబాబు

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రస్తుతమున్న ఒక్క అడుకు వెండి తూంగా విశక్కునకు బదులుగా రెండడుకుల వెండి తూంగా విశక్కు సమర్పణ



తయారు చేసినవారు:

నా దెల్ల సంవత్సు శెట్టి & కంపెనీ,

లోహ, బిల్లర వెండి పాత్రుల వ్యాపారులు

177, నేతాజీ సుభాస్‌చంద్రబోస్ రోడ్, మద్రాసు

సరియైన దారిలో అడుగు వేయండి

మీ పంప్‌సెట్టు కష్టమీయకుండా పని చేయాలని, మీ పొలాలకు నిరంతరాయంగ నీరు పారాలని కోరుతున్నారా? అయితే, సరియైన దారిలో అడుగు వేయండి. నేడే మీ పంప్‌సెట్టుకు ఎల్ అండ్ టి(L&T)స్టార్టరు అమర్చండి. ఇది మీ పంప్‌సెట్టుకు సంపూర్ణ రక్షణ నిస్తుంది. ఎప్పుడైనా మోటరు ఓవర్‌లోడ్ అయినా, లేక, కరెంట్ వోల్టేజి తగ్గినా, ఎల్ అండ్ టి స్టార్టరు వెంటనే మోటరును కరెంట్ నుండి వేఱు చేసి అది కాలిపోకుండా కాపాడుతుంది. ఈ స్టార్టరులో అమర్చిన దట్టమైన వెండి కాంటాక్టులు ఈ స్టార్టరుకు దీర్ఘాయువును ఇస్తాయి. దీనిని తయారు చేయువారు లార్సెన్ అండ్ టూబ్రో—ఈ పేరే ఈ స్టార్టర్ నమ్మకత్వమునకు గ్యారంటీ. మీ అవసరమునకు తగినట్టుగా అన్ని రకముల స్టార్టర్లు—అనగా, డైరెక్ట్—ఆన్-లైన్, స్టార్-డెల్టా మొ॥నవి లభిస్తాయి.



స్విచ్‌గియర్ డివిజన్

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్

పి. ఓ. బాక్స్ 278, బొంబాయి-1

పి. ఓ. బాక్స్ 619, కలకత్తా-16

పి. ఓ. బాక్స్ 323, న్యూ ఢిల్లీ-1

పోస్ట్ బ్యాగ్ 5247, మద్రాస్-2

అధికారం పొందిన సాకిస్టులు :

విజయవాడ :- శేఖర్ అండ్ రావ్ * సికింద్రాబాద్ అండ్ విశాఖపట్నం - యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

అనంతపురం - శ్రీ గామా మోటార్ అండ్ జనరల్ స్టోర్సు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 5667& 5220